AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం



www.aakshitha.com

People's voice

# ఆక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY








epaper.aakshitha.com

akshithanews akshithatelugudaily

శనివారం 24, మే 2025 | సంపుటి : 15 సంచిక : 206 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్


## కవిత లేఖ ఓటిటి
# ఫ్యామిలీ డ్రామా



- కాంగ్రెస్ వదిలిన బాణం అంటూ బండి సెటైర్స్
- కవిత లేఖ డ్రామా వెనక రేవంత్ : రఘునందన రావు

వివరాలు 2లో..



## వందేళ్లయినా కేసీఆర్ ఫ్యామిలీ
# అంతా ఒక్కటే

- లేఖను సృష్టించాల్సిన పని రేవంత్‌కు ఎందుకు?
- బిఆర్ఎస్ డ్రామాలో భాగమే కవిత లేఖ: కోమటిరెడ్డి

పేజీ 2




ఆర్టిఫిషియల్ లేఖను కూడా ఎమ్మెల్సీ కవిత సరిగా రాయలేక పోయారని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి విమర్శించారు. లేఖకు, ఎమ్మెల్సీ కవితకు సంబంధమే లేదని కోమటిరెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కలిసి కవిత పేరుతో లేఖ రాశారని అన్నారు.



## ఎన్ని సార్లయినా
# మోడిని కలుస్తా

- ఎన్నికలప్పుడే రాజకీయాలు...అందరినీ కలుపుకుని పోతా
- కేసీఆర్ తన 40 ఏళ్ల అనుభవాన్ని అభివృద్ధికి కేటాయించాలి
- నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం
- వారికి పరిహారం న్యాయం చేసే బాధ్యత జగ్గారెడ్డిదే
- జహీరాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి

ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పని చేస్తామని తెలిపారు. ఎన్నిసార్లయినా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసు కొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శు క్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు.



వార్త 2లో

# లేఖ రాశా

- అయినా అది ఎలా లీకయ్యిందన్నదే ప్రశ్న
- కేసీఆర్ దేవుడు...ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయి
- ఉన్న విషయాలనే లేఖ ద్వారా తెలియ చేశా
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

పేజీ 2



## తెల్ల ఏనుగులా
# కాళేశ్వరం

- పునాదులు లేకుండా కట్టిన ఏకైక నిర్మాణం
- కమిషన్ నోటీసులు ఇస్తే విపరీత వ్యాఖ్యలా
- తప్పు చేయకుంటే విచారణకు రావాలి
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

8




8



# సత్తా చాటాం

ప్రపంచానికి మన సత్తాను చాటగలిగాం
ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తి లేదు
ఢిల్లీలో బిఎస్ఎఫ్ కార్యక్రమంలో అమిత్ షా



## రూ.200 కోట్లు విలువ
# చేసే స్థలం కబ్జా

జూబ్లీహిల్స్‌లో కూల్చేసి
స్వాధీనం చేసుకున్న హైడ్రా

2



## చీటింగ్ కేసులో ట్యాపింగ్
# శ్రవణ్ రావు

కస్టడీ విచారణకు
తీసుకున్న
పోలీసులు

2

# కవిత లేఖ ఓటిటి ఫ్యామిలీ డ్రామా

### కాంగ్రెస్ వదిలిన బాణం అంటూ బండి సెటైర్స్

### కవిత లేఖ డ్రామా వెనక రేవంత్ : రఘునందన రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖపై ఇప్పటికే రేవంత్ క్యాబినెట్‌లోని పలువురు మంత్రులు స్పందించారు. తాజాగా కవిత లేఖపై బీజేపీ సైతం స్పందించింది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన ట్విట్టర్ వేదికగా శుక్రవారం స్పందించారు. కాంగ్రెస్ వదిలిన బాణం అనే శీర్షికతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. డాడీకి రాసిన లేఖ ఒక ఓటీటీ- ఫ్యామిలీ డ్రామాగా మారవచ్చునని ఆయన వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. తెలంగాణను విఫలం చేశాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వారంత కలిసి బీజేపీని నిందిస్తున్నారని చెప్పారు. కుటుంబ పాలనను తమ పార్టీ నిత్యం వ్యతిరేకిస్తునే ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అది గాంధీ ఫ్యామిలీ అయినా.. కల్వకుంట్ల ఫ్యామిలీ అయినా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కుటుంబ పార్టీలు వారి వ్యక్తిగత సంక్షోభాలను ప్రజా భావోద్వేగంగా మార్చడానికి ప్రయత్నిస్తాయన్నారు. ఎవరైనా దోషి అయితే.. వారిని ఏదీ రక్షించ లేదన్నారు. కానీ ఈ అంశాన్ని తెలంగాణ చూస్తుందని.. ఆ క్రమంలో ఈ డ్రామాను తీవ్రంగా పరిగణించడం లేదని తెలిపారు. అయితే ప్రతీ సర్వేలో భారతీయ జనతా పార్టీ గ్రాఫ్ పెరుగుతుందన్నారు. శబ్దం లేకుండా, అధికారం లేకుండా, కేవలం ప్రజల నమ్మకంతోనే తమ పార్టీ ప్రజల్లో అంతర్లీన ప్రవాహంగా వెళ్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు నిజమైన మార్పుతోపాటు- అభివృద్ధిని సైతం కోరుకుంటున్నారని తెలిపారు. రాజకీయం.. కుటుంబ డ్రామా కాదన్నారు. ఆ మార్పు బీజేపీతోనే అవుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇక కల్వకుంట్ల కవిత లేఖపై బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్ రావు స్పందించారు. కవిత లేఖ రాజకీయ పంచాయితీనా? ఆస్తుల పంచాయితీనా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కవిత మరో షర్మిల కాబోతున్నట్లు- కనిపిస్తోందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి కవిత వెళ్లే అవకాశాలు కనపడుతున్నాయన్నారు. కవిత లేఖ డ్రామా వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్లు కనిపిస్తోందని చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో వారసత్వ చిచ్చు నిజమని తెలుస్తోందన్నారు. కవితను బయటకు పంపేందుకే కేటీఆర్, హరీశ్‌రావు ఒకటయ్యారని తెలిపారు. ఎవరు ఏం చేసినా తెలంగాణలో మాత్రం బీజేపీదే అధికారమని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# వందేళ్లయినా కేసీఆర్ ఫ్యామిలీ అంతా ఒక్కటే

### లేఖను సృష్టించాల్సిన పని రేవంత్‌కు ఎందుకు?

### బిఆర్ఎస్ డ్రామాలో భాగమే కవిత లేఖ: కోమటిరెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఆర్టిఫిషియల్ లేఖను కూడా ఎమ్మెల్సీ కవిత సరిగా రాయలేక పోయారని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి విమర్శించారు. లేఖకు, ఎమ్మెల్సీ కవితకు సంబంధమే లేదని కోమటిరెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కలిసి కవిత పేరుతో లేఖ రాశారని అన్నారు. కోమటి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. లెటర్ ఆలోచన ఎలా వచ్చిందో, ఎక్కడ ప్లాన్ వేశారో తనకంతా తెలుసునని చెప్పారు. 20 లేదా 30 సీట్లలోనే బిఆర్ఎస్ పోటీ- చేస్తుందని, బిఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో బిజెపితో కలుస్తుందని జోస్యం చెప్పారు. వందేళ్లయినా కెసిఆర్ కుటుంబం కలిసే ఉంటుందని, కెసిఆర్ కుటుంబంలో కలహాలు అనేది పెద్ద డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత గురించి ఆలోచించే సమయం తనకే లేదని, ఇక మా సిఎం రేవంత్ రెడ్డికి ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. వరంగల్ లో కెసిఆర్ పెట్టిన సభ తాను ఒక్కడినే పెట్టగలనని కోమటి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాసకు భవిష్యత్తు లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత రాసినట్లు- బయటకు వచ్చిన లేఖపై ఆయన స్పందించారు. ఆ లేఖ.. ఓ జోక్ అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడారు. మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ రాసే లేఖ ఓ పద్ధతిగా ఉందా? ఆ లేఖను సృష్టించాల్సిన అవసరం మాకేంటి? భారాసలో చీలిక ఏమీ లేదు.. ఇదంతా ఓ డ్రామా. దానిలో భాగమే ఈ లేఖ. తండ్రికి లేఖ రాయాల్సిన అవసరమేంటి? ఆమె నేరుగా చెప్పొచ్చు కదా! కల్వకుంట్ల కుటుంబంలో విభేదాలు వస్తాయంటే ఎవరైనా నమ్ముతారా? వారు గొడవపడరు.. ఒకవేళ అలా జరిగితే అది ఆస్తుల గురించే అవుతుందని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.

# రూ.200 కోట్లు విలువ చేసే స్థలం కబ్జా

### జూబ్లీహిల్స్‌లో కూల్చేసి

### స్వాధీనం చేసుకున్న హైడ్రా

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

జూబ్లీహిల్స్‌లో దాదాపు రూ.200 కోట్లు విలువ చేసే రెండెకరాల పార్క్ స్థలాన్ని ఆక్రమణదారుల చెర నుంచి హైడ్రా విడిపించింది. ప్రభుత్వ స్థలాలన్ని కబ్జాచేయడమే గాకుండా తనదే స్థలం అంటూ సుప్రీం దాకా వెళ్లగా కోర్టు దానిని తిరస్కరించింది. దీంతో హైడ్రా రంగప్రవేశం చేసి స్థలంలో ఉన్న కట్టడాలను కూల్చేసి దానిని కాపాడింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 41 పెద్దమ్మగుడి సమీపంలో నాలాతో పాటు పార్క్ రహదారిని ఆక్రమించి నిర్మించిన భవనాలను హైడ్రా సిబ్బంది శుక్రవారం నేలమట్టం చేసింది. ఇంటిని అద్దెకు తీసుకొని ఆ ఇంటి యజమానికి తెలియకుండా చుట్టూ ఉన్న ప్రభుత్వ, ప్రజావసరాల కోసం ఉద్దేశించిన స్థలాలను ఆక్రమించిన కబ్జాదారుడు.. హోటల్, హాస్టల్‌కు అద్దెక్కిచ్చి నెలకు రూ.10లక్షలు వసూలు చేస్తున్నాడు. ఈ విషయంపై హైడ్రాకు ఇంటి యజమాని ఫిర్యాదు చేయడంతో స్పందించిన హైడ్రా.. గతంలోనే కిరాయిదారుడికి నోటీసులు ఇచ్చింది. సదరు కిరాయిదారుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఆ నిర్మాణాలపై ఎలాంటి హక్కు లేదని.. రోడ్డు, నాలాను ఆక్రమించి భవనాలు ఎలా నిర్మిస్తారని ఆగ్రహం వ్యక్తం చేసింది. నాలాతో పాటు రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించడంతో హైడ్రా రంగంలోకి దిగింది. దీంతో శుక్రవారం బుల్డోజర్లతో విరుచుకుపడి వాటిని నేలమట్టం చేసింది. ఆ ప్రదేశంలో జీహెచ్ఎంసీ చక్కటి పార్క్‌ను ఏర్పాటు- చేయనున్నట్టు- హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైడ్రా చర్యలను స్థానికులు అభినందించారు. ప్రభుత్వభూమిని కాపాడారని కొనియాడారు. ఈ కూల్చివేతల సందర్భంగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# చీటింగ్ కేసులో ట్యాపింగ్ శ్రవణ్ రావు

### కస్టడీ విచారణకు తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

చీటింగ్ కేసులో శ్రవణ్ రావును పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. అఖండ సంస్థను మోసం చేసిన వ్యవహారంపై సీసీఎస్ పోలీసులు ఆరా తీస్తున్నారు. రూ.6.58 కోట్లపై ప్రశ్నించడంతో పాటు బ్యాంకు లావాదేవీలను పరిశీలిస్తున్నారు. చీటింగ్ కేసులో శ్రవణ్ రావును నాంపల్లి కోర్టు ఒక్కరోజు పాటు- కస్టడీకి అనుమతించిన విషయం తెలిసిందే. దీంతో చంచల్ గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న శ్రవణ్ రావును శుక్రవారం సీసీఎస్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కుంటున్న శ్రవణ్ రావుపై చీటింగ్ కేసు నమోదు అయ్యింది. అఖండ సంస్థకు కోట్లలో నష్టం కలిగించడంతో పాటు మోసానికి పాల్పడ్డారంటూ బాధితులు సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎకోర్ ఇండస్ట్రీ నుంచి ముడి ఇనుమును కొనుగోలు చేస్తే టన్నుకు భారీగా లాభం ఉంటుందంటూ అఖండ ఎంటర్ ప్రైసెస్ సంస్థ నుంచి రూ. రూ.6.58 కోట్లు- తీసుకుని మోసానికి పాల్పడ్డాడు శ్రవణ్ రావు.

# ఎన్ని సార్లయినా మోడిని కలుస్తా

### ఎన్నికలప్పుడే రాజకీయాలు...అందరినీ కలుపుకుని పోతా

### కేసీఆర్ తన 40 ఏళ్ల అనుభవాన్ని అభివృద్ధికి కేటాయించాలి

### నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం

### వారికి పరిహారం న్యాయం చేసే బాధ్యత జగ్గారెడ్డిదే

### జహీరాబాద్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి

**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**





ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లయినా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ








పాల్గొన్నారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు





చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పులబాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేసేందుకు కంకణం కట్టు-కున్నామని స్పష్టం చేశారు. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని సిఎం రేవంత్ వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని అన్నారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీ 40 ఏళ్ల రాజకీయ అనుభవాన్ని మాకు చెప్పండని కోరారు. పదవి ఉంటేనే వస్తా అంటే ఎలా? అని ప్రశ్నించారు. మేము పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నామని.. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాడాలని హితవు పలికారు. ఏ రోజు తాను సీఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. మీరు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని.. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చుదిద్దుతామని తెలిపారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం అందిస్తున్నామని చెప్పారు. భూమి లేని రైతులకు కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు.. వరి వేసుకుంటే ఉరే అని ఆనాటి సీఎం అన్నారని.. కానీ నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం 5500 కోట్లు- కేటాయించామని.. కోటి మంది మహిళలను కొటేశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు.. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు- వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్ఫూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు గత పదేళ్లుగా ఉద్యోగాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను ముందున్న అన్న వ్యక్తి ఇంట్లో మాత్రం అందరికి ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటు-న్నామని.. మీ అందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు. అలాగే సీఎం రేవంత్‌రెడ్డి జగ్గారెడ్డి గురించి మాట్లాడారు. జగ్గారెడ్డి భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తారు. వారికి ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత జగ్గారెడ్డికి అప్పజెబుతున్నా. వారికి మంచి భోజనం పెట్టించి జగ్గారెడ్డి పట్టాలు ఇస్తారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమీక్ష చేసి నిధులు మంజూరు చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు...ఆ తర్వాత అభివృద్ధి మన అజెండా. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ కి రెండు కళ్ళలాంటి వారు. పటాన్ చెరు మినీ ఇండియా ప్రాంతం. ఇఊఉర, ఇఉర, కఒః, ఇక్రిశాట్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే.. సింగూరు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మారుస్తాంఅని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.





# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించిన మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

**వరంగల్, అక్షిత బ్యూరో:**

శుక్రవారం వరంగల్ నగరం లో వివిధ ప్రైవేట్ ఆసుపత్రి లో వైద్యం చేయించుకున్న పేద లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం కోరుతూ మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయగా ఆయా దరఖాస్తులను పరిశీలించి ఆర్థిక సహాయం మంజూరు చేస్తూ చెక్కులను జారీ చేశారు. శుక్రవారం ఖిలావరంగల్,మండి బజార్, దేశాయి పేట, కాశిబుగ్గ, కరీమాబాద్, ఉర్సు కు చెందిన 20 మంది లబ్ధిదారులకు పది లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్సీ సారయ్య వారి నివాసంలో అందించారు. ఈ కార్యక్రమం లో 25 వ డివిజన్ కార్పొరేటర్



బస్వరాజు శిరీష,శ్రీమాన్, గుండేటి నరేంద్ర కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, మాజీ కార్పొరేటర్లు, జన్ను అరుణ్, తత్తరీ లక్ష్మణ్, బిల్ల శ్రీకాంత్,దామెర సర్వేషం, జన్ను రవి, దూపం సంపత్, గోరంటల రాజు, తాహేర్, కరాటే ప్రభాకర్,భైరబోయిన చంద్రమౌళి, బోలుగొడ్డు శ్రీనివాస్, బండ్ల సురేందర్, జింజిరాల వేణు,మార్త ఆంజనేయులు, పెండ్యాల కొమురయ్య, ఇమ్రాన్, క్యాతం వేణు లబ్ధిదారులు పాల్గొన్నారు..

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాదిగ ఎమ్మెల్యేలు...

## మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలని కోరిన మాదిగ ఎమ్మెల్యేలు



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణ లో మాదిగ సామజిక వర్గానికి అవకాశం కల్పించాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేసిన ఎస్సీ మాదిగ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు మందుల సామెల్ , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , వేముల వీరేశం , కాలే యాదయ్య సంఖ్యా పరంగా ఆధిపత్యం కలిగిన మాదిగ సామాజిక వర్గానికి మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతి పత్రం అందజేసారు. రాష్ట్రంలోని దళిత జనాభాలో 60 శాతం మాదిగలు ఉన్నారు. సమాన ప్రాతినిధ్యం కోసం మంత్రివర్గంలో మాదిగ సామాజికవర్గం నుండి మంత్రిని నియమించడాన్ని పరిశీలించాలని. మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయాన్ని, సామాజిక స్ఫూర్తిని నింపాలని కోరారు. త్వరలో జరుగబోయే మంత్రివర్గ విస్తరణలో కచ్చితంగా మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.

# మాజీ సర్పంచ్ కొమ్మూరి గోపాలరావు మాతృమూర్తి మృతి

## -మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం రామాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొమ్మూరి గోపాలరావు మాతృమూర్తి సుశీలమ్మ శుక్రవారం కన్నుమూశారు. ఈ వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సుశీలమ్మ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన ఆయన గోపాలరావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఘనంగా మంత్రి కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు





## జ్ఞాపికను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పిఆర్

**అక్షిత న్యూస్,మాడ్గులపల్లి:**

తెలంగాణ ముద్దుబిడ్డ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మాడ్గులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గడ్డం పురుషోత్తంరెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నిఅయన నివాసంలో కలిసి కలియుగ దైవమైన తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేసి జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. తాజా మాజీ జడ్పీటీసీ పుల్లెంల సైదులు ఆధ్వర్యంలో మాడ్గులపల్లి మండల కేంద్రంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభి మానులకు స్వీట్ లు, పండ్లు,పంపిణీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మంత్రి పదవిని త్యాగం చేసి,పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతున్న మహా నాయకుడు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, నాయకులు ఆరూరి నరేష్, నాగిరెడ్డి, వెంకటయ్య, గురవయ్య, వీరయ్య, కుమార్, కోటేశ్ ,శ్రీను, జానక య్యలతో పాటు పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొ న్నారు.

# ఎరువుల విక్రయాలు ఈపాస్ మెషిన్ల ద్వారానే చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఎరువుల విక్రయాలను ఈపాస్ మెషిన్ల ద్వారానే చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య





శారద పేర్కొన్నారు. శుక్రవారం వరంగల్ శివనగర్ లోని సాయి కన్వెన్షన్ లో వరంగల్ జిల్లాలోని రిటైల్ ఎరువుల వ్యాపారులకు కొత్త ఎల్1 ఈపాస్ మెషిన్ల కంపెనీ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని డీలర్లకు ఈపాస్ మెషిన్ ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డీలర్లు అందరూ తప్పనిసరిగా ఎరువుల విక్రయాలను ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఈపాస్ మిషన్ల స్థానంలో కొత్త %ూ%1 ఈపాస్ మెషిన్లను పంపిణీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎరువుల శాఖ వారు మరియు రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు ఈరోజు 171 ఈపాస్ మెషిన్లను కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ వారు డీలర్లకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది తెలిపారు. రైతులకు ఎరువుల పంపిణీ పారదర్శకంగా సాగేందుకు, ప్రభుత్వ నిబంధనల మేరకు ఆధునిక సాంకేతికత వినియోగం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. "ఈ–పాస్ మెషిన్లతో ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా సాగుతుందని. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో, సరైన రేట్లకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. డీలర్లు నిబంధనల ప్రకారం మెషిన్లను ఉపయోగించి సరఫరా జరపాలని తెలిపారు. "ఈ–పాస్ మెషిన్లతో ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, వ్యవసాయ సహాయ సంచాలకులు కే దామోదర్ రెడ్డి , జి నర్సింగం, వ్యవసాయ అధికారి రవీందర్ , టెక్నికల్ ఏవో కృష్ణారెడ్డి , కోరమండల్ ఇంటర్నేషనల్ కంపెనీ జోనల్ మేనేజర్ సుజన్ కుమార్ , సుమన్ రెడ్డి , కోరమండల్ కంపెనీ సిబ్బంది వరంగల్ జిల్లాలోని ఎరువుల రిటైల్ డీలర్లు పాల్గొన్నారు.

# జీపీవో పరీక్షలపై సమీక్ష

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, అక్షిత బ్యూరో**

శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జీపీవో పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరిగే పరీక్షకు 198 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. వరంగల్ లోని ఇస్లామీయ జూనియర్ కళాశాలలో పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్లపై హెచ్‌వోడీ అటెస్టు చేయించాలన్నారు. అలాగే ఐడీ ప్రూఫ్ తీసుకొని పరీక్షకు హాజరు కావాలని, పరీక్ష కేంద్రంలో పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. డిఆర్ ఓ పరీక్షను పర్యవేక్షిస్తారన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. డీఎంహెచ్‌వో ఆరోగ్య శిబిరం, నిరంతరాయ విద్యుత్, మునిసిపల్ శాఖలకు పారిశుద్ధ్యం పనుల కేటాయింపులు చేశారు. ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, డిఎం హెచ్ ఓ , సాంబశివరావు, ఎన్పిడిసిల్ ఎస్ఈ, బల్దియా హెల్త్ ఆఫీసర్ రాజేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ అర్షియా తబస్సుమ్, ఏవో విశ్వ ప్రసాద్ , తహసీల్దార్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భారీగా ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్న వరంగల్ నార్కోటిక్ పోలీసులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ నార్కోటిక్స్ పోలీసులు నిఘా వర్గాలు సమాచారం తో సుమారు కోటి,ఐదు,లక్షల,ముప్పై ఎనిమిది వేలు రూపాయలు విలువ గల, 210 కిలోలు 760 గ్రాములు నిషేదిత ఎండు గంజాయి పట్టుకున్నారు. వరంగల్ నార్కోటిక్స్ పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం నిందితులు శ్రీను అనే వ్యక్తి అడవి అన్నవరం, ఆంధ్రప్రదేశ్ నుండి బయలుదేరి ఖమ్మం లో భాస్కర్, రాము, వినోద్ లను కలిసి, ఈ నలుగురు మరిపెడ- తొర్రూరు-వరంగల్ మీదుగా అక్రమంగా గంజాయి తరలించుతూ హైదరాబాద్ లో అమ్మడానికి వెళుతుండగా అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం సమాచారం రాగ, రాజు ఎస్సై సిబ్బంది తో రవీందర్ ఇన్స్పెక్టర్ ఆదేశాలను అనుసరించి ఉర్సు గుట్ట జంక్షన్ వద్ద ఉండగా ట్రాక్టర్ లో గంజాయి అక్రమంగా అడవి అన్నవరం, ఆంధ్రప్రదేశ్ నుండి హైదరాబాద్ కు పైన తెలిపిన నలుగురు నిందితులు తక్కువ ధర కొనుగోలు చేసి హైదరాబాద్ కి అమ్మడానికి వెళ్తుండగా ఎస్ఐ రాజు సిబ్బంది పై నలుగురు నిందితులను పట్టుకొని అందులో ట్రాక్టర్ వాహనంలో ఉన్న 105 ప్యాకెట్లు సుమారు 210 కిలోలు 760 గ్రాములు గల గంజాయిని స్వాధీనం చేసుకొని, ట్రాక్టర్ మరియు ట్రాక్టర్ కి పైలట్ వెహికల్ షిఫ్ట్ ల్ షిఫ్ట్ కార్ ను, నిందితుల దగ్గర ఉన్న 5 సెల్ ఫోన్స్ ని నిస్వాధీనపరచుకోన్నారు. నిందితులపై వరంగల్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ నందు ఎఫ్ఐ,ఆర్ నమోదు చేసి నిందితులను జుడిషియల్ కస్టడీ కిపంపించారు. గతంలో గుగులోతు భాస్కర్,స్వామి పైన కేతావత్ రాము నాయక్, మేగ్య పైన, కొర్ర వినోద్ కుమార్, మంగ్యపైన ఇంతకు ముందు వివిధ పోలీస్ స్టేషన్ లలో గంజాయి కి సంబందించిన కేసు లు అయ్యి, జైలు కి కూడా వెళ్లినట్లు తెలిపారు. అదుపులో ఉన్న నిందితుల వివరాలు గుగులోతు భాస్కర్ స్వామి,తిరుపతి,కేతావత్ రాము నాయక్,మేగ్య, ఇంజపూర్ కమన,కొర్ర వినోద్ కుమార్, మంగ్య, విరోధుల శ్రీను, దేముడు, వారితో పాటు పరారిలో ముగ్గురు నిందితులు ఉన్నట్లు నార్కోటిక్ పోలీసులు తెలిపారు.




# మాజీ మంత్రిని హరీష్ రావు ను కలిసిన నంగునూరు మండల డైరెక్టర్...

**నంగునూర్, అక్షిత ప్రతినిధి:**

నూతనంగా ఎన్నికైన సిద్దిపేట శ్రీ కృష్ణ యాదవ ఫంక్షన్ హాల్ నంగునూరు మండల డైరెక్టర్ ముడికే పర్శారాములు మాజీమంత్రి తన్నీరు హరీష్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ పరుశరాములు కు మాజీ మంత్రి హరీష్ రావు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేస్తు నంగునూరు మండలం నర్మెట నుండి యాదవ ఫంక్షన్ హాల్ కు డైరెక్టర్ గా గెలవడం సంతోషకరమన్నారు. నీ మీద ఎంతో నమ్మకం ఉంచి గెలిపించారు. కాబట్టి యాదవ సంఘం సభ్యులకు నీ వంతు బాధ్యత నెరవేర్చాలని తెలిపారు పరశరాములు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బైరి రాములు వివిధ మండలాల డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలి

**దుబ్బాక అక్షిత ప్రతినిధి.**



రాయపోల్ మండల కేంద్రంలోని పరిధిలో ఐకెపి కొనుగోలు కేంద్రంను ఐకెపి ఎపిఎం కిషన్ శుక్రవారం సందర్శించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు . ధాన్యం కొనుగోలులో ఆలస్యం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రం నిర్వహకులతో మాట్లాడుతూ ధాన్యం నింపిన బస్తాలను వెంటవెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులు పండించుట ధాన్యమును వర్షాలకు తగలకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి కిష్టయ్య వివో సుభద్ర కమిటీ మెంబర్లు లక్ష్మి లావణ్య రైతులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

### సంపాదకీయం...

# అంకెలూ అబద్ధాలూ!

అబద్ధాలు మూడు రకాలంటారు పండితులు! ఒకటి అలవోకగా చెప్పేవి! రెండు ఆచి తూచి చెప్పేవి! మూడు అంకెలతో చెప్పేవి!ఇంగ్లీషులో "ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్" అంటారు గాని దీన్ని మనం వర్తమానానికి వర్తింపజేసి చెప్పాలంటే "అబద్ధాలు అంకెలు" అనాలి. "సత్యమేవ జయతే" అని సాక్షాత్తు జాతీయ చిహ్నం మీదనే రాసుకున్న దేశంలో పాపం అంకెలకు ఈ గతి పట్టింది. చాలా విచిత్రమైన విషయం ఏమంటే మన చట్టసభల్లో "అబద్ధం" అనడం దాదాపు నిషేధం. పొరపాటున ఏ సభ్యుడైనా అంటే అర్జెంటుగా సభాపతి దాన్ని "సత్య దూరం" అని సరిదిద్దుకోమంటారు. బహుశా భవిష్యత్ నాయకుల్ని, ప్రభుత్వాలను, చట్ట సభల్ని దృష్టిలో వుంచుకొనే కాబోలు నన్నయ శకుంతల చేత "నూరు కొడుకుల కన్నా ఒక సత్య వాక్యం గొప్పద"ని నిండు సభలో దుష్యంతుడికి సుద్దులు చెప్పిస్తాడు.ఇలా ఎంత చెప్పుకున్నా ఏం లాభం! ఆధునిక అబద్ధం మాత్రం అంకెల్ని ఆయుధాలుగా మార్చుకొని, సామాజిక మాధ్యమాల స్వారీ గుర్రాలెక్కి వీరవిహారం చేస్తూనే వుంది. పండితుల చేతిలో పడ్డ గణాంకాలు కోరిన రూపంలోకి మారి సత్యాలను సమాధి చేస్తూనే వున్నాయి.ఇదంతా ఒక ఎత్తు. ప్రభుత్వాలది ఒక ఎత్తు. అంకెల గారడీ కోసమే




దాని యంత్రాంగమంతా అహోరాత్రాలు శ్రమిస్తూ వుంటుంది. ప్రజల్ని పిచ్చోళ్లను చేస్తూనే వుంటుంది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా అవే గణాంకాలు రూపాంతరం చెందుతాయి. ఎదురు దాడికి శస్త్రాస్త్రాలుగా మారతాయి.సున్న, స్థాన విలువ లాంటి అసాధారణ గణితావిష్కరణలు చేసిన భారతదేశంలో ఆమాత్రం గణాంక మాయాజాల కళా వైదుష్యం వుండదా అని సరిపెట్టుకుంటే (గర్వపడితేనో!) అది వేరే సంగతి. దీనివల్ల సత్యం ఎంత సమాధి అవుతోందనుకుంటే మాత్రం గుండె గుభిల్లుమంటుంది.ఈ అబద్ధాలకు, అంకెలకు మన దేశంలో వున్న గాఢాతిగాఢ స్నేహ బంధాన్ని ఇటీవల ఒక ఆంగ్ల దినపత్రిక కరోనా మరణాల లెక్కలతో మన కళ్ళ ముందుంచింది.

దీని ప్రకారం గుజరాత్ ప్రభుత్వం 2021లో కేవలం 5812 కరోనా మరణాలు జరిగాయని పేర్కొంటే నిజంగా జరిగినవి దీనికి 44 రెట్లు ఎక్కువ! అంటే రెండు లక్షలు. ఇలా చూస్తే అభివృద్ధి సంగతి ఎలా ఉన్నా అబద్ధాల్లో మాత్రం గుజరాత్‌ను మించిన రాష్ట్రం దేశంలోనే లేదు. ఉత్తరప్రదేశ్ కేవలం 14,551 మరణాల్ని లెక్కల్లో చూపిస్తే నిజానికి దీనికి 19.5 రెట్ల మరణాలు జరిగాయి. అంటే 2.6 మరణాల్ని ఈ రాష్ట్రం మాయం చేసేసింది! మధ్యప్రదేశ్‌లో కూడా లెక్కల్లోకి వచ్చిన మరణాలకు వాస్తవ మరణాలకు తేడా దాదాపు 20 రెట్లు వుంది. ఇక తెలంగాణలో 18 రెట్లు%ొ%బీహార్, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాల్లో ప్రకటించిన మరణాల కంటే 13 రెట్లు ఎక్కువ మరణాలు జరిగాయి. తమిళనాడు కూడా తక్కువేం తినలేదు. రెండు లక్షల మరణాలు తక్కువ చేసి చూపించింది. కేరళ, కర్ణాటకల్లో మాత్రం ఈ తప్పుడు లెక్కలు బాగా తక్కువగా ఉండడం విశేషం.

**అన్నీ కలిపి చూస్తే మన కేంద్ర ప్రభుత్వం 2021లో ప్రకటించిన కరోనా మరణాలు 3.30 లక్షలు. కానీ వాస్తవంగా జరిగినవి 21.5 లక్షలు. అంటే 6.5 రెట్లు ఎక్కువ !**

ఇంత నిగ్గు తేల్చడానికి ఆ ఆంగ్ల పత్రిక మొదట కరోనా పూర్వపు 2015-2019 కాలంలో జరిగిన మరణాల వివరాలు సేకరించింది. వీటి ఆధారంగా 2020, 2021 సంవత్సరాల్లో ఎన్ని సాధారణ మరణాలు జరిగే అవకాశం వుందో లెక్కించింది. రిజిస్టర్ జనరల్, జనాభా కమిషనర్ కార్యాలయాలు ఈ రెండు సంవత్సరాల్లో ప్రకటించిన మరణాలకు వీటికి మధ్య ఎంత తేడా వుందో లెక్క తీసి కరోనా మరణాల అసలు సంఖ్యను కూపీ లాగింది. ఇక దీనికి ఆయా ప్రభుత్వాలు ప్రకటించిన మరణాలకీ తేడా ఎంతో రాష్ట్రాల వారీ లెక్కగట్టి వాస్తవాలను బయటపెట్టింది. ఇప్పుడు ఊహించండి అంకెలు ఎంతెంత అబద్ధాలు చెప్పగలవో, ఇలాంటి అబద్ధాల్ని ప్రభుత్వాలే ఎలా వండి వారుస్తున్నాయో, "సత్యమేవ జయతే" నినాదం సత్యంగా మారాలంటే ఎంత కాలమూ, ఎంత శ్రమా, ఎంత నిష్ఠా అవసరం అవుతాయో!

## హెరాల్డ్ కేసులో రేవంత్ పేరు ప్రస్తావన

### రేవంత్ బండారం బట్టబయలైందన్న కెటిఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

:నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరును ఇడి ప్రస్తావించడంతో సిఎం అవినీతి బండారం మొత్తం బయటపడిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. యంగ్ ఇండియా సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు ఇప్పిస్తానని రేవంత్ రెడ్డి ప్రలోభ పెట్టాడని ఇడి నమోదు చేసిన చార్జిషీట్‌తో సిఎం అవినీతి సామ్రాజ్యం బట్టబయలైందని అన్నారు. అధికారం కోసం ముఖ్యమంత్రి కాకముందే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు వందల కోట్లు కట్టబెట్టిన వ్యవహారం కుండబద్దలు కొట్టినట్టయిందని పేర్కొన్నారు. వందల కోట్లతో మొదలైన రేవంత్ అవినీతి బాగోతం గత ఏడాదిన్నరలో సిఎం పదవిని అడ్డం పెట్టుకుని ఏకంగా వేల కోట్లకు చేరిందని ఆరోపించారు. దివ్యమైన తెలంగాణని దివాళా తీసి వేల కోట్లు కొల్లగొట్టడం వల్లే ఇడి కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారని దుయ్యబట్టారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి,- పొంగులేటి తరహాలో చీకట్లో బిజెపి పెద్దల కాళ్లు పట్టుకుంటారా..? అని నిలదీశారు. ఇడి కేవలం చార్జిషీటులో పేరు పెట్టడం వరకే పరిమితం అవుతుందా.. లేక రేవంత్ రెడ్డిని విచారణను పిలిచి మొత్తం అవినీతి కుంభకోణాలను కక్కిస్తుందా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో రోజురోజుకూ పేట్రేగిపోతున్న అంతర్గత కుమ్ములాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కకావికలమైందని, పెరిగిపోతున్న తిరుగుబాట్లతో సిఎం కుర్చీ ఎప్పుడూ కూలిపోతుందో అనే భయం రేవంత్ రెడ్డిని అడుగడుగునా వెంటాడుతోందని అన్నారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటు-న్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి.. అ-టె-న్షన్ డైవర్షన్ కోసం రోజురోజుకూ చేస్తున్న చిల్లర చేష్టలు, కొత్త కుట్రలకు తెరపడినట్టే అని పేర్కొన్నారు. సిఎం రేవంత్‌కు పిల్లనిచ్చిన మామ సూదిని పద్మారెడ్డియే స్వయంగా కాళేశ్వరంలో అవినీతి జరగలేదనడంతో ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ పార్టీ ఫ్యూజులు ఒక్కసారిగా ఎగిరిపోయయని వ్యాఖ్యానించారు. కమిషన్లు లేనిదే ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క ఫైలు కదలడం లేదని స్వయంగా కేబినెట్ మంత్రి కొండా సురేఖ




కుండబద్దలు కొట్టడంతో కాంగ్రెస్ నిర్వాకాలన్నీ వరుసగా వెలుగుచూస్తున్నాయని చెప్పారు. 30 శాతం పర్సెంటేజీలు ఇవ్వనిదే సొంత ప్రభుత్వంలో పనులు కావడం లేదని సాక్షాత్తూ కాంగ్రెస్ ఎంఎల్ఎ అనిరుధ్ రెడ్డి ఆ పార్టీ బట్టలిప్పడంతో కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల ముందు ముఖ్యమంత్రి అవినీతి బాగోతం బట్టబయలు కావడంతో కుడితిలో పడిన ఎలుకలా కాంగ్రెస్ పార్టీ కొట్టు-కుంటోందని విమర్శించారు. పచ్చని రాష్ట్రంలో చిచ్చుపెట్టడమే కాకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ-చేస్తూ, పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి పాపం పండిందని వ్యాఖ్యానించారు. చివరికి ధర్మం గెలుస్తుంది..జై తెలంగాణ..జై కెసిఆర్ అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

# మళ్లీ జడలు విప్పుతున్న కరోనా

### ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కేసుల నమోదు అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక

విజయవాడ/హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

: యావత్ ప్రపంచాన్నీ వైరస్‌తో వణికించిన కరోనా మహమ్మారి మళ్లీ జడలు విప్పుతోన్న సూచనలు కనిపిస్తున్నాయి. దేశంలో గత నాలుగు రోజులుగా అక్కడక్కడా కరోనా మాట వినిపిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి. అయితే, తాజాగా తెలంగాణలో కరోనా కేసు నమోదు నమోదైంది. హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఒక డాక్టర్‌కు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపోతే కడపలో కరోనా పాజిటివ్ కేసు నమోదు అయ్యింది. నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన 75 ఏళ్ల మహిళ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం కడప రిమ్స్‌లో చేరింది. వృద్ధురాలికి తీవ్ర జ్వరం ఉండటంతో అనుమానించిన వైద్యులు గత రాత్రి కరోనా పరీక్షలు చేశారు. ఈ నేపథ్యంలో ఆమెకు కరోనా సోకినట్లు- రిమ్స్ వైద్యులు తేల్చారు. వృద్ధురాలికి వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. ఇక కడప జిల్లాలో మరోసారి మొదటిగా ఒక కరోనా కేసు వెలుగులోకి రావడంతో జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక నిన్న విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఏపీలో ఇప్పటి వరకు రెండు కరోనా కేసులు నమోదు అయ్యాయి. విశాఖలో వివాహితకు కరోనా పాజిటివ్ అని తేలింది. మద్దెలపాలెంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వివాహిత చలి జ్వరం, తీవ్రమైన దగ్గుతో ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో చేరగా.. వైద్య పరీక్షల్లో కోవిడ్ 19గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆరోగ్య శాఖ అధికారులు కేజీహెచ్‌లో మరోసారి శాంపిల్‌ను పరీక్షించగా అది కూడా పాజిటివ్ గానే నిర్ధారణ అయ్యింది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండగా వైద్యులు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయగా హోం ఐసోలేషన్‌లో ఉంచారు. ఆ వెంటనే ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మద్దెలపాలెంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. వివాహిత కుటుంబ సభ్యులందరికీ కరోనా పరీక్షలు నిర్వహించేందుకు నమూనాలు సేకరించి కేజీహెచ్‌కు పంపించారు. వారందరూ కూడా హోం ఐసోలేషన్‌లో ఉండాలని వైద్యులు సూచించారు. కాగా.. ఇప్పటికే ఏపీ వైద్య ఆరోగ్య శాఖ కరోనాకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన ఆదేశాలిచ్చింది. గ్రూప్‌గా ఉన్న చోట తిరగవద్దు అంటూ పలు ఆదేశాలను ఈనెల 21నే వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చింది.ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాస్కులు కచ్చితంగా వాడాలని పేర్కొంది. అలాగే చలి జ్వరం , దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి-వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాల నొప్పులు, బాడీ పెయిన్స్, ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. రైల్వేస్టేషన్లు , బస్టాండ్లు విమానాశ్రయాలు వంటి వాటిలో కోవిడ్ నిబంధనలు పాటించాలని ఏపీ ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# మిచెల్ మార్ష్ మెరుపు సెంచరీ

**అక్షిత ప్రతినిధి :**



వరుస విజయాలతో ఐపీఎల్ సీజన్ 2025 తొలిస్థానంలో నిలిచి జోరు మీద ఉన్న గుజరాత్ టైటాన్స్‌కు లక్నో సూపర్ జియాంట్స్ ఝలక్ ఇచ్చింది. ప్లేఆఫ్స్‌కు తొలిసారి చేరుకున్న గుజరాత్ లీగ్ మ్యాచ్‌లో హ్యాట్రిక్ విజయాల అనంతరం ఒక ఓటమిని చవిచూసింది. ప్లేఆఫ్స్‌కు చేరకపోయినా పరువు నిలబెట్టుకోవాలనే కసితో ఆడిన లక్నో మంచి విజయాన్ని అందుకుంది. 33 పరుగుల తేడాతో ఎల్ఎస్‌జీ మ్యాచ్‌ను సొంతం చేసుకుంది.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జియాంట్స్ 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 235 పరుగులు సాధించింది. మిచెల్ మార్ష్ బ్యాట్‌తో దుమ్మురేపడంతో భారీ స్కోర్ సాధ్యమైంది. చివరి రెండో లీగ్ మ్యాచ్‌లో మిచెల్ 64 బంతుల్లో 117 పరుగులతో అదరగొట్టాడు. 10 ఫోర్లతో చెలరేగగా.. 8 సిక్సర్లతో గుజరాత్ బౌలర్లపై విజృంభించాడు. ఓపెనర్ మర్‌క్రమ్ 36 పరుగులు చేయగా.. కెప్టెన్ రిషబత్ పంత్ 16 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. మిచెల్‌కు సహకరిస్తూ నికోలస్ పూరన్ 27 బంతుల్లో 56 పరుగులు చేసి అర్ధ శతకాన్ని నమోదు చేశాడు. 4 ఫోర్లు, 5 సిక్సర్లు బాది నాటౌట్‌గా నిలిచాడు. మిచెల్ మార్ష్ బ్యాటింగ్ ముందు గుజరాత్ బౌలర్లు తేలిపోయారు. స్టార్ బౌలర్లు ఉన్నా కూడా లక్నోను పరుగులు తీయకుండా నియంత్రించలేకపోయారు. అర్షద్ ఖాన్, సాయి కిశోర్ మాత్రమే అతికష్టంగా రెండు వికెట్లు తీశారు. లక్నో విధించిన భారీ స్కోర్‌ను గుజరాత్ టైటాన్స్ సాధించలేకపోయింది. 9 వికెట్లు కోల్పోయి 202 పరుగులు చేసింది. షారూక్ ఖాన్ అర్ధశతకం మినహా మిగతా బ్యాటర్లు భారీ స్కోర్ సాధించలేకపోయారు. సాయి సుదర్శన్ (21) తక్కువ స్కోర్ చేయగా.. కెప్టెన్ శుభమన్ గిల్ నుంచి కూడా భారీ స్కోర్ రాలేదు. 35 పరుగులకు ఔటవగా.. జోస్ బట్లర్ 33 పరుగులు చేశాడు. షెర్ఫానే రూథర్‌ఫోర్డ్ 22 బంతుల్లో 38 పరుగులతో మెరిశాడు. అర్షద్ ఖాన్ (1), కగిసో రబాడా (2), రషీద్ ఖాన్ (4లి), సాయి కిశోర్ (1) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ప్లేఆఫ్స్ చేరకున్నా పరువు నిలుపుకోవాలనే ఉద్దేశంతో బ్యాటర్లు విధించిన స్కోర్‌ను లక్నో బౌలర్లు విజయవంతంగా కాపాడారు. స్కోర్‌ను నియంత్రిస్తూనే వికెట్లు పడగొట్టారు. విల్ రూర్కీ 3 వికెట్లతో టైటాన్స్‌ను చావుదెబ్బ కొట్టగా.. ఆవేశ్ ఖాన్, ఆయుశ్ బదౌనీ తలా రెండు వికెట్లు తీశారు. ఆకాశ్ సింగ్, షాబాద్ అహ్మద్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ప్లేఆఫ్స్‌కు ఎప్పుడో చేరిపోయిన గుజరాత్ టైటాన్స్ లక్ష్య ఛేదనలో కొంత నిర్లక్ష్యం కనిపించింది. ఈ మ్యాచ్ గెలిచినా ఎలాంటి ప్రయోజనం ఉండదనే భావనతో ఎలాంటి పోరాటం చేయలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏమాత్రం అప్రమత్తత లేకపోవడంతో ఓటమి చెందిన గుజరాత్ టైటాన్స్ ట్రోఫీ గెలవాలంటే ఆటపై పూర్తి దృష్టి సారించాల్సి ఉంది. ఫైనల్‌లో తలపడాల్సిన జట్టు ఇలా ఏమరుపాటుతో ఉంటే కప్ చేజారినట్టే.

## ఐపీఎల్‌లో అత్యధికంగా ప్లే ఆఫ్ చేరిన జట్లు

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ 2025 లీగ్ దశ దాదాపు ముగింపుకు వచ్చేసింది. ఇక మిగిలింది ప్లే ఆఫ్, ఫైనల్ మ్యాచ్‌లే. ఈ నేపథ్యంలో అత్యధికసార్లు టైటిల్ గెల్చిన జట్లుగా చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ నిలిస్తే కేకేఆర్ జట్టు మూడు సార్లు టోర్నీ గెల్చుకుంది. అయితే కొన్ని జట్లు టైటిల్ గెలవకపోయినా అత్యధిక సార్లు ప్లే ఆఫ్ చేరాయి. ఐపీఎల్ 2025 సీజన్ 18 మరి కాస్సేపట్లో ముగుస్తోంది. ఈ 18 సీజన్లలో చెన్నై సూపర్ కింగ్స్ 5 సార్లు టైటిల్ గెల్చుకుంది. ఇదే జట్టు 12 సార్లు అత్యధికంగా ప్లే ఆఫ్స్ చేరింది. ఈ జట్టు తాజాగా 2023లో టోర్నీ గెల్చుకుంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్ తరువాత అత్యధికంగా ప్లే ఆఫ్ చేరిన జట్టు ముంబై ఇండియన్స్. 10 సార్లు ప్లే ఆప్ చేరగా 5 సార్లు టైటిల్ గెల్చుకుంది. ఈ జట్టు చివరిసారిగా 2020లో టైటిల్ సాధించింది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేకపోయిన ఆర్సీబీ 10 సార్లు ప్లే ఆఫ్ చేరింది. ఈ సీజన్‌లో 12 మ్యాచ్‌లలో 17 పాయింట్లు సాధించి 2వ స్థానంలో ఉంది. కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు ఇప్పటి వరకు 8 సార్లు ప్లే ఆఫ్‌కు చేరింది. మూడు సార్లు ట్రోఫీ గెల్చుకుంది. 2012, 2014 తరువాత గత ఏడాది 2024లో టైటిల్ గెల్చుకుంది. ఈసారి మాత్రం ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇప్పటి వరకు 7 సార్లు ప్లే ఆఫ్ చేరగా రెండు సార్లు టైటిల్ గెల్చుకుంది. 2009లో దెక్కన్ ఛార్జర్స్ పేరుతో 2016లో ఎస్ఆర్‌హెచ్ పేరుతో గెల్చుకుంది. గత ఏడాది 2024లో ఫైనల్‌లో పరాజయం చెందింది. ఈసారి ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక ఢిల్లీ కేపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు 6 సార్లు ప్లే ఆఫ్ చేరాయి. రాజస్థాన్ రాయల్స్ 2008లో ఓసారి టైటిల్ గెల్చుకుంది. ఈసారి ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక ఢిల్లీ కేపిటల్స్ ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేదు. 2020లో ఫైనల్ వరకు చేరింది. పంజాబ్ కింగ్స్ లెవెన్ 3 సార్లు ప్లే ఆఫ్ చేరింది కానీ టైటిల్ గెలవలేకపోయింది. ఈసారి 17 పాయింట్లతో ఇప్పటికే ప్లే ఆఫ్ స్థానం ఖాయం చేసుకుంది. ఇక గుజరాత్ టైటాన్స్ జట్టు తొలి సీజన్ 2022లోనే ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు మూడోసారి ప్లే ఆఫ్ చేరింది. లక్నో సూపర్ జెయింట్స్ రెండు సార్లు ప్లే ఆఫ్ చేరింది. ఈసారి ప్లే ఆఫ్‌కు ముందే నిష్క్రమించింది.

# ఆంధ్రప్రదేశ్‌కు విస్తరించిన సేవలు

### ముంబై, పుణె, నాసిక్‌లోనూ శాఖలకు సన్నాహాలు

### 25 ఏండ్ల ప్రస్థానంలో 62 బ్యాంకింగ్ అవార్డులు

### 900 మందికి ఉద్యోగావకాశాలు

### స్వరాష్ట్రంలో ప్రోత్సాహమే ప్రగతికి మార్గం వేసిందంటున్న గాయత్రి బ్యాంక్ సీఈవో వనమాల శ్రీనివాస్

**జగిత్యాల, అక్షిత ప్రతినిధి :**

జగిత్యాల కేంద్రంగా 25 ఏండ్ల క్రితం చిన్నగా ఏర్పాటైన గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్.. నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో శాఖలను విస్తరించి తన సత్తాను చాటుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరం అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్, హైదరాబాద్ సమత మహిళా కో-ఆపరేటివ్ బ్యాంక్, భువనగిరికి చెందిన యాదగిరి లక్ష్మీనర్సింహ స్వామి కో-ఆపరేటివ్ బ్యాంకులను విలీనం చేసుకొని దిగ్విజయంగా ముందుకు సాగుతున్నది. త్వరలోనే మహారాష్ట్రలోని ముంబై, పుణె లాంటి నగరాల్లోనూ శాఖల ఏర్పాటుకు బ్యాంక్ సిద్ధమవుతోంది. రెండున్నర దశాబ్దాల్లో 62 బ్యాంకింగ్ అవార్డులను కైవసం చేసుకోవడం ఖాతాదారుల్లో గాయత్రి బ్యాంక్ విశ్వసనీయతకు అద్దం పడుతున్నది.

## చిరు ఉద్యోగి నుంచి..

కో-ఆపరేటివ్ బ్యాంక్‌లో చిన్న ఉద్యోగం కోసం ఆశపడిన యువకుడు.. ఓ బ్యాంక్ ప్రారంభానికే పూనుకున్నాడు. జగిత్యాల వాసులు ఇచ్చిన సహాయ,సహకారాలతో ఏర్పడిన కో-ఆపరేటివ్ బ్యాంక్.. ఇప్పుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న బ్యాంక్‌గా పేరు సంపాదించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఏటా చిన్న బ్యాంకులకు ఇచ్చే పురస్కారాన్ని వరుసగా 19సార్లు సాధించి అత్యుత్తమ సేవలకు చిరునామాగా నిలవడం గమనార్హం. ప్రస్తుతం గాయత్రి కో-ఆపరేటివ్ బ్యాంక్ రెండు తెలుగు రాష్ట్రాల్లో 62 బ్రాంచ్‌లతో రూ.27 కోట్ల లాభాలతో, 900 మంది ఉద్యోగులతో పురోగమిస్తోంది. ఓ ఫైనాన్స్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేసిన వనమాల శ్రీనివాస్.. చివరకు జగిత్యాలలోనే కో-ఆపరేటివ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం విశేషం. 1998 డిసెంబర్ 31న గాయత్రి బ్యాంక్‌కు ఆర్బీఐ నుంచి అనుమతి వచ్చింది. అలా.. 1,008 మంది ఖాతాదారులతో, రూ.25.08 లక్షల మూలధనం (షేర్ క్యాపిటల్)తో 11 సెప్టెంబర్ 2000వ సంవత్సరంలో బ్యాంక్ ప్రారంభమైంది. అప్పట్లో బ్యాంక్ అధ్యక్షుడిగా ముత్యాల లక్ష్మణ్ రెడ్డి, సీఈవోగా వనమాల శ్రీనివాస్, మరో ఐదుగురు ఉద్యోగులు పనిచేసేవారు.

## ఖాతాదారులకు నమ్మకం కల్పిస్తూ..

రాష్ట్రవ్యాప్తంగా పలు కో-ఆపరేటివ్ బ్యాంకులు బోర్డులను తిప్పేస్తున్న తరుణంలోనూ గాయత్రి బ్యాంక్ నిలదొక్కుకోవడం విశేషం. ఖాతాదారుల్లో భరోసాను నింపి అంచలంచెలుగా ఎదిగింది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు బ్యాంకు పనివేళలుగా నిర్ణయించడం కలిసొచ్చింది. దాంతోపాటు అతి తక్కువగా డీడీ కమిషన్‌ను తీసుకోవాలని నిర్ణయించారు. అలాగే బ్యాంకులో కేవలం పోస్టల్ చార్జీలతోనే చెక్ క్లియరెన్స్‌లను కల్పించారు. నిమిషాల వ్యవధిలో కొత్త ఖాతాలను అందించడం సైతం కస్టమర్లను ఆకర్షించింది. ఖాతాదారులకు గాయత్రి నిర్భయ సేవింగ్స్ అకౌంట్ ద్వారా రూ.లక్ష ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించారు. జీరో బ్యాలెన్స్ అకౌంట్ సౌకర్యం కూడా ఉన్నది.

## స్వరాష్ట్రంలోనే అధిక వృద్ధి

జగిత్యాలలో ప్రారంభమైన గాయత్రి బ్యాంక్.. తెలుగు రాష్ట్రాలతోపాటు, ఇతర రాష్ట్రాల్లోనూ విస్తరిస్తుండటం సంతోషకరం. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆదాయం పెరగడం, వ్యాపార-వాణిజ్య రంగాలకు, పరిశ్రమలకు ప్రభుత్వం పెద్దపీట వేయడంతో గొప్ప ఫలితాలు వచ్చాయి. ఈ క్రమంలోనే బ్యాంకుల ప్రాధాన్యత పెరిగింది. ప్రజలకు అందుబాటులో ఉండేలా సేవలు అందించడంతో గాయత్రి బ్యాంక్‌పై నమ్మకం ఏర్పడింది. ఒక్క మాటలో చెప్పాలంటే స్వరాష్ట్ర ఏర్పాటు మా బ్యాంక్‌కు స్వర్ణయుగాన్ని తెచ్చింది.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## నయా లుక్‌తో టాటా అల్ట్రోజ్.. వచ్చే నెల 2 నుంచి బుకింగ్‌లు

### ప్రారంభ ధర రూ.6.89 లక్షలు

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటర్స్ సరికొత్త మాడల్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ మాడల్ అల్ట్రోజ్‌ను సరికొత్తగా డిజైన్ చేసి మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఏడు రకాల్లో లభించనున్న ఈ కారు రూ.6.89 లక్షల ప్రారంభ ధరతో లభించనున్నది. గరిష్ఠంగా రూ.11.49 లక్షలుగా నిర్ణయించింది. ఈ ధరలు న్యూఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. 1.2 లీటర్ల 3 సిలిండర్ పెట్రోల్ ఇంజిన్, 1.5 లీటర్ల 4 సిలిండర్ టర్బో డీజిల్ ఇంజిన్‌తో తయారు చేసింది. వచ్చే నెల 2న బుకింగ్‌లు ఆరంభించనున్న సంస్థ..అదే నెల చివరి నుంచి బుకింగ్ చేసుకున్న కస్టమర్‌కు అందచేయనున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా టాటా మోటర్స్ ప్యాసింజర్ వాహన ఎండీ శైలేష్ చంద్ర మాట్లాడుతూ..ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్యాసింజర్ వాహన విక్రయాలు సింగిల్ డిజిట్‌కు పరిమితంకానున్నట్టు చెప్పారు.



# కేంద్రమంత్రులతో సిఎం
# చంద్రబబు వరుస భేటీలు

## కేంద్రమంత్రులతో సిఎం చంద్రబబు వరుస భేటీలు

**జితేంద్ర సింగ్‌తో భేటీ..అంతరిక్ష తయారీ ఆవిష్కరణపై చర్చ**

**రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి ప్రతిపాదనలు సమర్పణ**

**సిఆర్ పాటిల్‌తో భేటీలో బనకచర్లపై ప్రత్యేకంగా చర్చ**

**గోదావరి మిగులు జలాలు వాడుకోవడమే ప్రధాన లక్ష్యమని వెల్లడి**

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

హస్తిన పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అవుతున్నారు. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ, భూ విజ్ఞాన శాఖల మంత్రి జితేంద్ర సింగ్‌తో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అంతరిక్ష తయారీ, ఆవిష్కరణలకు కీలక కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు కోరుతూ ఒక సమగ్ర ప్రతిపాదనను సీఎం సమర్పించారు. ఈ ప్రతిపాదనలో రాష్ట్ర మద్దతుతో రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి సంబంధించిన వివరాలున్నాయి. వీటిలో ఒకటి ఇస్రో షార్ అంతరిక్ష కేంద్రం సమీపంలో, మరొకటి లేపాక్షి వద్ద ఉంటాయి. ఉపగ్రహాల ఉత్పత్తి, ప్రయోగ వాహనాల అభివృద్ధి, పరిశ్రమల సహకారానికి ఇవి సమగ్ర కేంద్రాలుగా ఉపయోగపడనున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అంతరిక్ష సాంకేతికత సలహాదారుగా ఇస్రో మాజీ ఛైర్మన్ డా.ఎస్. సోమనాథ్ నియామకం గురించి కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా తెలియజేశారు.
ఆయన మార్గదర్శకత్వంలో అంతర్జాతీయంగా పోటీపడే అంతరిక్ష ఎకోసిస్టంను నిర్మించడంలో రాష్ట్ర ప్రయత్నాలకు ఈ నియామకం దిశానిర్దేశర చేస్తుందని వివరించారు. వ్యూహాత్మక స్థానం, పారిశ్రామిక బలం, భవిష్యత్తుకు సిద్ధమైన మౌలిక సదుపాయాలతో, భారతదేశ అంతరిక్ష రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ పూర్తిగా కట్టుబడి ఉందన్నారు.కేంద్రం ఈ విప్లవాత్మక మార్పులను గుర్తించి, తగిన విధంగా భాగస్వామ్యం కల్పిస్తుందనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు. అంతకుముందు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను సీఎం కలిశారు. ఈ సమావేశంలో పోలవరం - బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టు ప్రతిపాదనను సమర్పించారు. గోదావరి వరద నీటిని ఏపీలోని కరువు పీడిత ప్రాంతాలకు మళ్లించడమే ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు లక్ష్యం. జల్ జీవన్, బ్లూ రివల్యూషన్, మేక్ ఇన్ ఇండియా వంటి జాతీయ మిషన్ల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత దిగువ రాష్ట్రంగా మిగులు జలాలపై ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కును కూడా ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు. పోలవరం- బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టుకు సంబంధించిన వివరాల డీపీఆర్ త్వరలో సమర్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పనులను త్వరగా ముందుకు తీసుకెళ్లడానికి తక్షణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని సీఎం చంద్రబాబు అభ్యర్థించారు. శుక్రవారం ఉదయం కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో సీఎం సమావేశమై... ఏపీలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు సహకారంపై చర్చించారు. పీఎం సూర్యఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు సోలార్ రూఫ్ టాప్ కేటాయింపులు ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు. కేంద్రం సహకరిస్తే పునరుద్పాదన ఇంధన వినియోగంలో ఏపీ.. భవిష్యత్‌లో దేశానికి మార్గనిర్దేశం చేయగలదని అన్నారు. ఆపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ- అయిన సీఎం చంద్రబాబు.. ఏపీలో వ్యూహాత్మక రక్షణ, ఏరో స్పేస్ ప్రాజెక్టులపై చర్చించారు. సిఎం వెంట కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, చందరశేఖర్, ఎంపి లావు కృష్ణదేవరాయలు తదితరులు ఉన్నారు.









## ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు

**బిసలిలకు పదివే సబ్సిడీ అందించాలని వినతి**

**క్లీన్ ఎనర్జీకి సహకరించాలని**

**కేంద్రమంత్రికి వినతి**

**కేంద్రమంత్రి జోషితో చర్చించిన చంద్రబాబు**

**ట్విట్టర్ ద్వారా వివరాలు వెల్లడించిన సిఎం**

:ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. కేంద్రమంత్రులతో సీఎం వరుసగా భేటీలు అవుతున్నారు. శుక్రవారం ఉదయం న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషితో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సమావేశంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశం సంతృప్తిని ఇచ్చిందన్నారు. పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలి యోజన రూఫ్ టాప్ సోలార్ కెపాసిటీ- అలోకేషన్ పథకం కింద ఆంధప్రదేశ్‌కు అనుమతి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. 20 లక్షల ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు లక్ష్యాన్ని సాధించేందుకు సహకరించాలని కోరామన్నారు. ప్రతి నియోజకవర్గంలో బీసీలకు పదివేల రూపాయల వరకూ సబ్సీడీతో సోలార్ రూఫ్ టాప్‌లో సోలార్ ప్యానల్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు- వెల్లడించామని చెప్పారు. కేంద్ర సహకారంతో విద్యుత్తు ధరలు తగ్గించడంతో పాటు- క్లీన్ ఎనర్జీకి తమ వంతు సహకారం అందిస్తామని వెల్లడించినట్లు- చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా.. ఉదయం కేంద్రమంత్రి ప్రహాద్ జోషిని సీఎం చంద్రబాబు కలిశారు. ఈ సందర్భంగా పీఎం సూర్య ఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు రూఫ్‌టాప్ సోలార్ కేటాయింపులు ఇవ్వాలని సీఎం కోరారు. హరిత ఇంధనాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్య కేటాయింపుల కోసం ఓ ప్రతిపాదనను సమర్పించారు. 2025 జనవరిలో ఏపీడిస్కంలు సమర్పించిన ప్రతిపాదనకు త్వరితగతిన ఆమోదం తెలపాలని కేంద్రాన్ని కోరారు. ఈ ప్రతిపాదన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు ఉచిత రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌లు లభిస్తాయని. అలాగే బీసీ గృహాలకు కిలోవాట్‌కు రూ.10,000 చొప్పున 2 కిలోవాట్ల వరకు అమర్చుకునేలా సబ్సీడీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాష్ట్ర క్లీన్ ఎనర్జీ పాలసీ 2024-29 లో భాగంగా అదనంగా 72.6 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని, ఇందులో 40 గిగావాట్ల సౌరశక్తిని లక్షయంగా పెట్టు-కుందని.. ఇది సామాన్యులకు కూడా సౌరశక్తిని అందుబాటు-లోకి తీసుకు వస్తుందన్నారు. ప్రతిపాదిత యుటిలిటీ- నేతృత్వంలోని రూఫ్‌టాప్ మోడల్ ఏపీ విద్యుత్ కొనుగోలు వ్యయాలను తగ్గించడంతో పాటు-, బలహీన వర్గాలకు సాధికారత కల్పిస్తుందని, ఉద్యోగ కల్పనను ప్రోత్సహిస్తుందన్నారు. కేంద్రం సహకరిస్తే ఆంధప్రదేశ్ పునరుత్పాదక ఇంధన వినియోగంలో దేశానికి మున్ముందు మార్గనిర్దేశర చేయగలదని, ఒక బెంచ్‌మార్క్‌ను నెలకొల్పుతుందని సీఎం చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రక్షణ, ఏరోస్పేస్ రంగాలలో ఆంధ్రప్రదేశ్ దూరదృష్టిని కేంద్ర రక్షణ మంత్రికి సీఎం వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కీలక ప్రాంతాల్లో పారిశ్రామిక వృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పరిశోధన సహకారం, వ్యూహాత్మక సంస్థాపనలతో కూడిన సమగ్ర ప్రణాళికను వివరించారు. ఈ ప్రతిపాదనలలో ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ యూనిట్ల అభివృద్ధి, కీలక తయారీ యూనిట్ల పునరుద్ధరణ, స్వదేశీ విమానయాన కార్యక్రమాలకు మద్దతు, టెస్టింగ్, శిక్షణా కేంద్రాల ఏర్పాటు, ప్రత్యేకంగా స్థానికంగా లభించే సామర్థ్యాలను ప్రోత్సహించడానికి తగ్గ రక్షణ కేంద్రాల సృష్టి ఉన్నాయన్నారు. పటిష్టమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, క్రియాశీలక విధాన వాతావరణంతో ఆత్మనిర్భర్ భారత్‌ను రక్షణ ఉత్పత్తి, ఆవిష్కరణల ద్వారా ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించడానికి ఆంధప్రదేశ్ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.







www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com




# తమన్నాపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కన్నడిగులు..

మిల్కీ బ్యూటీ తమన్నా ఒకప్పుడు ఓ వెలుగు వెలిగింది. స్టార్ హీరోల సరసన నటించి మంచి క్రేజ్ సంపాదించుకుంది. బాహుబలి చిత్రంతో పాన్ ఇండియా స్టార్‌గా కూడా మారింది. ఆ తర్వాత తమన్నా పలు హిందీ చిత్రాలలో కూడా నటించి అలరించింది. అయితే ఇప్పుడు తమన్నాకి క్రేజీ ఆఫర్ దక్కింది. కర్ణాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్ తయారు చేస్తున్న ప్రఖ్యాత మైసూరు శాండల్ సబ్బులతో పాటు ఇతర ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్‌గా తమన్నా నియమించారు. ఈ ఒప్పందం రెండేళ్ల కాలానికి కుదరగా, ఇందుకోసం ఆమెకు రూ. 6.2 కోట్ల భారీ మొత్తం చెల్లించనున్నట్లు తెలుస్తుంది. అయితే తమన్నాని బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక చేయడం పట్ల కన్నడ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కన్నడలో ఇంత మంది స్టార్స్ ఉండగా, ఆమెని ఎంపిక చేయడం పట్ల కన్నడిగులు మండిపడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటక భారీ, మధ్యతరహా పరిశ్రమల మంత్రి ఎం.బి. పాటిల్ రియాక్ట్ అయ్యారు. తనకు కన్నడ పరిశ్రమపై గౌరవం ఉంది, కాని కేఎస్‌డిఎల్ సంస్థ తమ ఉనికిని దేశ వ్యాప్తంగా విస్తరించాలనే లక్ష్యం పెట్టుకుంది. అందుకే తాము పాన్ ఇండియా సెలబ్రిటీని ప్రచారకర్తగా పెట్టామని అన్నారు. తమన్నా ప్రస్తుతం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ చిత్రాలలో నటిస్తుంది. జాతీయ స్థాయిలో ఆమెకి గుర్తింపు ఉంది కాబట్టి అలాంటి వ్యక్తిని బ్యాండ్ అంబాసిడర్‌గా పెట్టుకుంటే తమ ప్రొడక్ట్‌ని మరింత విస్తరించవచ్చు. తమన్నా హై ప్రొఫైల్ బ్యూటీ,





# పండంటి బిడ్డకి జన్మనిచ్చిన కిరణ్ అబ్బవరం భార్య..

టాలీవుడ్ యువ కథానాయకుడు కిరణ్ అబ్బవరం గుడ్ న్యూస్ చెప్పాడు. తన భార్య రహస్య గురువారం రాత్రి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చినట్లు తెలిపారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా తెలియజేస్తూ బాబు ఫొటోను కూడా పంచుకున్నారు కిరణ్. ఈ ఫొటోలో బాబు సున్నితమైన కాలిని ముద్దాడుతూ కనిపించారు. 'రాజాగారు రాణివారు'లో సినిమా షూటింగ్ సమయంలో ప్రేమలో పడిన రహస్య, కిరణ్‌లు కొంత కాలం సీక్రెట్‌గా ప్రేమాయణం నడిపి2024లో ఇరు కుటుంబ సభ్యుల అంగీకారంతో వివాహం చేసుకున్నారు. అయితే కిరణ్ అబ్బవరం తండ్రైన విషయం తెలుసుకున్న అభిమానులు, పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా ఆయనకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# విరిసిన సిందూరం పదిలం ఈ బంధం

అగ్ర నటి ఐశ్వర్యరాయ్‌కి కేన్స్ చిత్రోత్సవంతో సుదీర్ఘ అనుబంధం ఉంది. 2002లో ఈ వేదికపై తొలిసారి మెరిసిన ఈ ప్రపంచసుందరి ప్రతీ ఏడాది క్రమం తప్పకుండా హాజరవుతూ వీక్షకుల్ని మెస్మరైజ్ చేస్తున్నది. ప్రస్తుతం జరుగుతున్న 78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఐశ్వర్యరాయ్ హాజరయ్యారు. ఈసారి సంప్రదాయ భారతీయ వస్త్రధారణలో ఆమె కనిపించారు. బెనారసీ చీర, వజ్రాలు పొదిగిన వివిధ హారాలను ధరించి రాయల్‌లుక్‌లో కేన్స్ ఎర్రతివాచీపై హొయలొలికించింది. అన్నింటికంటే ముఖ్యంగా ఐశ్వర్యరాయ్ నుదుటిన పెట్టుకున్న సిందూరం అందరి దృష్టిని ఆకర్షించింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకలా, పాకిస్థాన్ ప్రాయోజిత తీవ్రవాదంపై ఓ నిరసన ప్రకటనలా ఆమె సిందూరం ధరించారని అంటున్నారు. మరోవైపు గత కొన్ని నెలలుగా అభిషేక్ బచ్చన్-ఐశ్వర్యరాయ్ వివాహబంధంపై పుకార్లు వస్తున్నాయి. ఈ దంపతులిద్దరూ విడిపోనున్నారని బాలీవుడ్ మీడియాలో వార్తలొచ్చాయి. వాటన్నింటికి చెక్ పెడుతూ తమ బంధం తాలూకు విశ్వాసం, ప్రేమ, నిబద్ధతను చాటిచెప్పేలా ఆమె సిందూరం ధరించిందని అనుకుంటున్నారు. ప్రముఖ డిజైనర్ మనీష్ మల్హోత్రా డిజైన్ చేసిన బనారస్ చీరతో పాటు నుదుటిన సిందూరంతో ఈ ఏడాది ఐశ్వర్యరాయ్ కేన్స్‌లో భారతీయుల హృదయాల్ని కొల్లగొట్టింది. ఆమె లుక్‌పై సోషల్‌మీడియాలో ప్రశంసలు వెల్లువెత్తున్నాయి.






# ఫుల్‌మీల్స్‌లాంటి సినిమా

'ఈ సినిమాలో యాక్షన్, రొమాన్స్ సమపాళ్లలో ఉంటాయి. ఓ వినూత్నమైన కథతో రూపొందించాం. తప్పకుండా తెలుగు ప్రేక్షకులకు కొత్త అనుభూతినందిస్తుంది' అన్నారు అగ్ర హీరో విజయ్ సేతుపతి. ఆయన నటించిన తాజా చిత్రం 'ఏస్' నేడు ప్రేక్షకుల ముందుకొస్తున్నది. స్వీయ నిర్మాణ దర్శకత్వంలో అరుముగ కుమార్ తెరకెక్కించారు. రుక్మిణి వసంత్ కథానాయిక. ఈ చిత్రాన్ని శ్రీపద్మిని సినిమాస్ పతాకంపై బి.శివప్రసాద్ తెలుగులో విడుదల చేస్తున్నారు. గురువారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. గ్యాంబ్లింగ్ నేపథ్యం ఈ కథలో చిన్నభాగంగా మాత్రమే ఉంటుందని, క్రైమ్, కామెడీ, రొమాన్స్ అంశాలతో ఫుల్‌మీల్స్‌లాంటి సినిమా ఇదని దర్శకుడు అరుముగకుమార్ పేర్కొన్నారు. విజయ్ సేతుపతి అద్భుతమైన పెర్‌ఫార్మరని, అన్నీ కుదిరితే ఆయనతో 'రొమాంటిక్ డాన్' అనే చిత్రాన్ని త్వరలో ప్రకటిస్తానని నిర్మాత బి.శివప్రసాద్ తెలిపారు.

# కేన్స్‌లో విశ్వంభర హంగామా

అగ్రహీరో చిరంజీవి నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సోషియా ఫాంటసీ డ్రామా 'విశ్వంభర'. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌ని కూడా మేకర్స్ మొదలుపెట్టిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే.. ప్రస్తుతం జరుగుతున్న కేన్స్ అంతర్జాతీయ ఫెస్టివల్‌లో 'విశ్వంభర' చిత్రం చర్చనీయాంశమైంది. ఈ చిత్ర నిర్మాతల్లో ఒకరైన విక్రమ్‌రెడ్డి.. కేన్స్ ఫెస్టివల్‌లో 'విశ్వంభర ఎక్స్‌క్లూజివ్ బుక్'ను లాంచ్ చేశారు. తదనంతరం 'విశ్వంభర' కథ, భారతీయ పురాణాల విశిష్టత, బుక్ విశేషాలను ఆహుతులకు వివరించారు.



# తెల్ల ఏనుగులా కాళేశ్వరం ప్రాజెక్ట్

**పునాదులు లేకుండా కట్టిన ఏకైక నిర్మాణం**

**కమిషన్ నోటీసులు ఇస్తే విపరీత వ్యాఖ్యలా**

**తప్పు చేయకుంటే విచారణ కురావాలి**

**బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాళేశ్వరంలో అక్రమాలు తేల్చేందుకే దేశంలోనే పేరు మోసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ వేశామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. తప్పు చేయకుంటే నోటీసులు ఇచ్చినప్పుడు హాజరు కాకుండా అనవసర వాదనలు ఎందుకని అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్కతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏ తప్పూ చేయకుంటే నోటీసు ఇవ్వగానే అంత ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. నోటీసు ఇవ్వగానే కమిషన్‌ను తప్పుబడుతూ మాట్లాడటం విచారకరమన్న ఉత్తమ్.. ఇందిరగాంధీ లాంటి వాళ్లే కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారని గుర్తు చేశారు. నోటీసులు ఇచ్చాక జ్యుడీషియల్ కమిషన్‌నే కించపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. చట్టపరమైన చర్యలు తీసుకునేందుకే జ్యుడీషియల్ కమిషన్ వేశామన్నారు. బాంబులు వేశారని చెబుతున్నారు.. అప్పుడు మీరే ప్రభుత్వంలో ఉన్నారు. మేడిగడ్డపై బాంబులు వేస్తే అప్పుడు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు పేర్కొనలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తెల్ల ఏనుగుతో పోల్చుతూ కాగ్ నివేదికలో పేర్కొంది. భారాస నేతలు జేబులు నింపుకొనేందుకు మేడిగడ్డ ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. డీపీఆర్‌లో పేర్కొన్న ప్రదేశం కాకుండా మరోచోట ప్రాజెక్టు కట్టారు. నాలుగు రెట్లు– వ్యయం పెరిగిన ప్రాజెక్టుతో అదనపు ఆయకట్టు– నామమాత్రంగా పెరిగింది. కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. కాళేశ్వరం తెల్ల ఏనుగుగా మారబోతోందని కేంద్ర సంస్థలు చెప్పాయి. భారాస ఎంపీల మద్దతుతోనే ఎన్డీఎస్ఏ చట్టం వచ్చింది. కాళేశ్వరం డీపీఆర్, రీడిజైన్, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ఎన్డీఎస్ఏ చెప్పింది. ప్రాజెక్టును పునఃవినియోగంలోకి తేవడంపై మేం చాలా అధ్యయనం చేస్తున్నాం. ప్రాజెక్టు పునాదుల్లోనే ఎన్నో లోపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కూలిపోయిన ప్రాజెక్టును అద్భుతమని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. జ్యుడీషియల్ కమిషన్ ముందు హాజరై వాళ్ల వాదన ఏంటో వినిపించాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

## నాణ్యమైన విద్య అందించాలి

**సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్**



**మిర్యాలగూడ, మే 23 అక్షిత ప్రతినిధి :**

పేద విద్యార్థులకు శిక్షణ ద్వారా నాణ్యమైన విద్యనందించాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కోరారు. మిర్యాలగూడ పట్టణంలోని పిఎంఎస్ఆర్ఐ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మిర్యాలగూడ మండల ఉపాధ్యాయుల వృత్యాంతర శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం సబ్ కలెక్టర్ అమిత్ పరిశీలించారు. శిక్షణ జరుగుతున్న విధానంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ పేద విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎల్.బాలునాయక్, రిసోర్స్ పర్సన్స్ ఉన్నారు.

# లేఖ రాశా

**అయినా అది ఎలా లీకయ్యిందన్నదే ప్రశ్న**

**కెసిఆర్ దేవుడు...ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయి**

**ఉన్న విషయాలనే లేఖ ద్వారా తెలియ చేశా**

**ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు లేఖ రాయడంపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. కేసీఆర్‌కు తాను లేఖ రాశానని చెప్పారు. రెండు వారాల క్రితమే తాను లేఖ రాశానని.. ఆ లేఖ ఎలా లీక్ అయ్యిందో తనకు అర్థం కావడం లేదన్నారు. అమెరికా నుంచి హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కవితను మీడియా ప్రతినిధులు లేఖ అంశంపై ప్రశ్నించారు. దీనికి స్పందించిన కవిత.. నిజమే ఆ లేఖ తానే రాశానని స్పష్టం చేశారు. ఇదే సమయంలో కొన్ని సంచలన కామెంట్స్ చేశారామె. నేను కేసీఆర్‌కు లేఖ రాశాను. రెండు వారాల క్రితమే కేసీఆర్‌కు లేఖ రాశాను. నా అభిప్రాయాలను లేఖ ద్వారా తెలియజేశాను. కేసీఆర్‌కు రాసిన లేఖ ఎలా లీక్ అయిందో తెలియడం లేదు. కేసీఆర్ దేవుడు.. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయి. కేసీఆర్‌కు నేను రాసిన లేఖ బయటకు వస్తే.. పార్టీలో ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటీ–. కేసీఆరే మా నాయకుడు. కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తాం. లేఖ రాయడంలో పర్సనల్ ఎజెండా ఏమీ లేదని కవిత చెప్పుకొచ్చారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ ముందుకు పోతుందని వెల్లడించారు. తనకు పార్టీ, కేసీఆర్‌తో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ప్రతిపక్ష నాయకులు సంబర పడొద్దని.. వాళ్లకు కోతికి కొబ్బరి చిప్పదొరికినట్టయ్యిందన్నారు. 'నేను నాకొడుకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ పూర్తి చేసుకుని అమెరికా నుంచి వెళ్లి వచ్చే లోపల మరేదో లేఖ లీకైందని చెప్పి గత రెండు మూడు రోజులుగా హంగామా జరుగుతున్నట్లు– తెలుస్తోంది. ఈ సందర్భంగా నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. రెండు వారాల కిందట కేసీఆర్‌కి లేఖ రాయడం జరిగింది. గతంలో కూడా నా అభిప్రాయాలను కేసీఆర్‌కు లేఖ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ సారి కూడా లేఖ రాశాను. నేను మొన్ననే చెప్పాను. కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయి అని. చెప్పిన కొద్ది రోజుల్లోనే నేను అంతర్గతంగా కేసీఆర్ కి రాసిన ఉత్తరం బహిర్గతం కావడంతో పార్టీలో ఏం జరుగుతుందో అన్నది మనమందరం ఆలోచించాల్సిన విషయం. నేను వేరే విషయాలు ఏం చెప్పలేదు. నేను కేవలం పార్టీలో అన్ని స్థాయిల్లో ఉన్న నాయకులందరూ అనుకుంటున్న విషయాలు దాదాపు సగం తెలంగాణ ప్రజలు అనుకుంటు–న్న విషయాలను మాత్రమే నేను పెద్ద ఎత్తున చెప్పడం జరిగింది. తనకు ఎలాంటి పర్సనల్ ఎజెండా లేదు. తనకు వ్యక్తిగతంగా ఎవరి మీద ద్వేషం లేదు. ఎవరి మీద ప్రేమ లేదు. కానీ నేను రాసిన లేఖ. అంతర్గతంగా రాసిన లేఖ బహిర్గతమైందంటే దీని వెనుక ఉన్నది ఎవరు అనేది ఆలోచించుకోవాల్సిన విషయమని కవిత వ్యాఖ్యానించారు.

# సత్తా చాటాం

**ప్రపంచానికి మన సత్తాను చాటగలిగాం**

**ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తి లేదు**

**ఢిల్లీలో బిఎస్ఎఫ్ కార్యక్రమంలో అమిత్ షా**








**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు బుద్ధి చెప్పడమే గాకుండా, భారత సైనిక శక్తి పాటవాన్నిప్రపంచానికి తెలియ చేశామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు దేశ రాజధానిలో జరిగిన 22వ బీఎస్ఎఫ్ పదవి పురస్కార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్'ను ప్రశంసించారు. ఈ బీఎస్ఎఫ్, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అద్భుతంగా పనిచేశాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతమైందన్నారు. గతంలో పాకిస్థాన్ ఆధ్వర్యంలో జరిగిన దాడులకు ఆయా ప్రభుత్వాలు తగిన సమాధానం ఇవ్వలేదని అమిత్ షా విమర్శించారు. కానీ 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితి మారిందన్నారు. ఉగ్ర శిబిరాలపై దాడి చేశామని అన్నారు. కానీ పాక్ మాత్రం జనావాసాలు, విమాన స్థావరాలపై దాడులకు తెగించిందని అన్నారు. వాటిని మన రక్షణ దళాలు సమర్థంగా తిప్పికొట్టడమే గాకుండా పాక్ కోలుకోలేని విధంగా జవాబిచ్చామని అమిత్ షా అన్నారు.

ఉగ్రవాద దాడులకు గట్టి సమాధానం ఇవ్వడమే కాదు, భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశామన్నారు. 2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఉరీలో జరిగిన దాడి దేశాన్ని కలచివేసింది. ఈ దాడిలో భారత సైనికులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చారు. దీనికి సమాధానంగా భారత సైన్యం మొదటిసారిగా శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లి సర్జికల్ స్ట్రైక్ నిర్వహించింది. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది. ఈ సర్జికల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత సైన్యం శక్తిని చాటిచెప్పింది. ఉరీ దాడి తర్వాత, 2019లో పుల్వామాలో మరో దాడి జరిగింది. ఈ దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సమాధానంగా భారత వైమానిక దళం ఎయిర్ స్ట్రైక్ నిర్వహించి, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ ద్వారా భారత్.. సాయుధ బలగాల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించిందన్నారు. పహల్గామ్ దాడి తరవాత తగిన గుణపాఠం చెబుతామని ప్రదాని బీహార్‌లో ప్రకటించారని, అందుకు అనుగుణంగానే ఆపరేషన్‌లో భారత సైన్యం,

# ఆశ్రయం, హ్యాండ్ అఫ్ హెూప్ ఆధ్వర్యంలో కుందారంలో ఉచిత వైద్య శిబిరం...!





**– 618 మందికి ఉచిత వైద్య పరీక్షలు**

**– 219 మంది కంటి పరీక్షలు**

**– 70 మందికి కంటి అద్దాలు పంపిణీ**

**– 109 మందికి దంత పరీక్షలు...!!!!!**

**జనగామ , అక్షిత ప్రతినిధి:**

ఆశ్రయం – హ్యాండ్ అఫ్ హెూప్ హైదరాబాద్ వారి టీం లీడర్ జంగ జయరాజు ఆధ్వర్యంలో తెలుగు బాప్టిస్ట్ సంఘం కుందారం స్థానిక కాపరి రెవరెండ్ పి.విలియం సమన్వయంతో ఉచిత మెడికల్ క్యాంపు జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో మొత్తం 618 మందికి డాక్టర్లు భరత్, ప్రియా హర్ష, దేవసహాయం, దంత వైద్యులు డాక్టర్ మనోజ్ఞ, కంటి వైద్య నిపుణుడు శ్రీధర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 219 మంది కంటి పరీక్షలు చేయించుకోగా 70 మందికి కంటి అద్దాలు అందజేశారు. 109 మందికి దంత పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ స్వామి, ల్యాబ్ టెక్నీషియన్ కుసుమ, ఎక్స్ – రే టెక్నీషియన్ సనా బేగం, శామ్యూల్, రాకేష్, రవి, సామ్ కంచి, పాస్టర్ కుమార్, స్థానిక సంఘ పెద్దలు ఎస్.ఇస్సాక్, పి.బిక్షపతి, ఎస్.కృష్ణ, పి.జితేందర్, సిహెచ్.వెంకటేష్, పి.ఎల్లయ్య, పి.సోమయ్య, ఏ.యాదగిరి, సిహెచ్.నర్సెల్లయ్య, బి.బిక్షపతి, సిహెచ్.చంద్రయ్య, సోమయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట డిఎంహెచ్ వొను భాధ్యతల నుండి తప్పించిన ప్రభుత్వం

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా లో వైద్య ఆరోగ్య శాఖ పరిస్థితి నానాటికి దారుణంగా తయారు కావడంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిఎంహెచ్ వొ డాక్టర్ కోట చలం ను డిఎంహెచ్ వొ సూర్యాపేట భాధ్యతల నుండి తప్పించారు.. ఆయన స్థానంలో ఎల్ బి నగర్ డిఎంహెచ్ వొ డాక్టర్ చంద్రశేఖర్ ను సూర్యాపేట జిల్లా కు ఇంఛార్జ్ డిఎంహెచ్ వొ గా నియమించినట్లు వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

**WANTED**

Ex Service man required at
Yerkaram Toll plaza (Anil Kumar Shukla)
interest Candidate contact at Toll Plaza .

Mobile No : 7080717627

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073



www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శనివారం, 24 మే 2025 | పేజీలు : 8


## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల



వార్త 8లో

# ప్రకృతి వ్యవసాయం మేలు

## వాణిజ్య పంటలు పండించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి





వార్త 2లో



## మంత్రిని కలిసిన రాయపోల్ మండల కాంగ్రెస్ నాయకులు

వార్త 8లో



## ధాన్యం కోనుగోలు వేగవంతం చేయాలి

వార్త 8లో

## తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన రాజేందర్ రెడ్డి

హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :

హుజూర్ నగర్ రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా పనిచేస్తున్న నూకల రాజేందర్ రెడ్డి ని తహశీల్దార్ మేళ్లచేర్వు బదిలీ చేయడంతో శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టారు గతంలో మేళ్లచేర్వు తహశీల్దార్ గా పనిచేసిన జ్యోతి యాదాద్రి భువనగిరి జిల్లా కు కేటాయించగా మోత్కూర్ మండల తహశీల్దార్ గా కొనసాగుతున్నారు.



# ప్రైవేటుకు రెఫర్ చేస్తే కఠిన చర్యలు

బాలింత మృతి సంఘటనపై మిర్యాలగూడ శిరీష హాస్పిటల్ పై మెజిస్టేరియల్ విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 2లో



## నరమేధం వెంటనే ఆపాలి

వార్త 8లో

# ప్రకృతి వ్యవసాయం మేలు

## వాణిజ్య పంటలు పండించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రత్యామ్నాయ పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం పట్ల జిల్లా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలే కాకుండా , కూరగాయలు, పండ్ల తోటలు, వాణిజ్య పంటలు సాగు చేయడం, ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల న్నారు. శుక్రవారం ఉదయాదిత్య భవన్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, వ్యవసాయ అధికారులతో రానున్న వానకాలం వ్యవసాయ సాగు సంసిద్ధత పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు క్రమం తప్పకుండా పండించే వరి,పత్తి వంటి పంటల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, ప్రత్యేకించి వరిలో శ్రమ ఎక్కువ, ఆదాయం తక్కువగా ఉండడం, పంట అమ్మకంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవ డం, అకాల వర్షాల వంటి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని జిల్లా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్ళించాలని, ముఖ్యంగా కంది, కూరగాయలు, పండ్ల తోటలు,అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటలవైపు వారిని మళ్లించాలని తెలిపారు. వీటితోపాటు, ప్రకృతి వ్యవసాయంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించేలా రైతులకు అవగాహన కల్పించాలని, రైతు ఉత్పత్తి సంస్థల ఏర్పాటు, మరింతమంది అభ్యుదయ రైతులను తయారు చేయడంపై దృష్టి సాధించాలని కోరారు. ఉద్యాన పంటలు, నూతన వంగడాల సాగుకు సంబంధించి ప్రతి 2 మండలాలను కలిపి ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి మార్కెటింగ్ కు ప్రోత్సాహం కల్పించేలా నెలలోపు ప్రతిపాదనలు సమర్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఉద్యాన పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ప్రభుత్వం తరఫున సబ్సిడీ, డ్రిప్ వంటి సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలు ,ఉద్యాన పంటలు, కూరగాయల పంటల సాగు, అధిక దిగుబడులు సాధించే అంశాలపై వచ్చేవారం అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. వ్యవసాయ రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు రైతులు, శాస్త్రవేత్తలు,వ్యవసాయ అధికారులు,ప్రభుత్వం సమగ్రమైన ఆలోచనతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని మాజీ శాసనసభ్యులు, కట్టంగూరు రైతు ఉత్పాదక సంస్థ వ్యవస్థాపకులు నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. వివిధ రకాల పంటల సాగు, ప్రకృతి వ్యవసాయంలో అద్భుతాలు సాధిస్తున్న అభ్యుదయ రైతులు మరి కొంతమంది అభ్యుదయ రైతులను తయారు చేయాలని, రైతులలో వ్యాపార దృక్పథం పెరగాల్సిన అవసరం ఉందని, రైతులు పండించిన పంటలకు పటిష్ట మార్కెట్ వ్యవస్థ ఉండాలని, మధ్యదళారీ వ్యవస్థ తగ్గాలని అన్నారు. వ్యవసాయంలో ఉత్పాదకత పెరిగి పెట్టుబడి తగ్గేలా చూడాలన్నారు. ప్రతి పంటకు పట్టిష్టమైన మార్కెట్ వ్యవస్థను ఏర్పాటు చేయటమే కాకుండా, సూక్ష్మ పరిశ్రమలు,ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వల్ల రైతులు పండించిన పంటలకు విలువ ఆధారిత సౌకర్యం కలుగుతుందన్నారు. జిల్లాలో గడచిన 10 సంవత్సరాలలో నీటిపారుదల సౌకర్యాలు పెరిగినందున రైతులు వరి వైపు కాకుండా ఇతర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కోరారు. చందంపేట అభ్యుదయ రైతు పద్మారెడ్డి మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో పంటలు పండించడం, సంప్రదాయ పద్ధతిలో భూగర్భ జలాలు పెంచేందుకు కందకాల తవ్వకం, ఉధ్యాన, కూరగాయల పంటల వల్ల గడిచిన 10, 15 సంవత్సరాల నుండి వ్యవసాయంలో తాను అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నానని, గత 14 సంవత్సరాలుగా పంటలకు ఎలాంటి రసాయన ఎరువులు వినియోగించలేదని తెలిపారు. వరి ద్వారా రైతులకు ఎలాంటి లాభం లేదని, అందువలన ప్రత్యామ్నాయ పంటలవైపు రైతులు వెళ్ళవలసిన అవసరం ఉందని, ఇందుకు ప్రభుత్వం అవసరమైన వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీ అందజేయాలని కోరారు. ప్రకృతి వ్యవసాయ రైతు మరియు ప్రకృతి వ్యవసాయ జిల్లా స్థాయి కమిటీ సభ్యులు అంజిరెడ్డి మాట్లాడుతూ తాను గడిచిన పది సంవత్సరాల నుండి ఏలాంటి పురుగుమందులు ,ఎరువులు వాడకుండా సాధారణ పంటలతో పాటు, పనస, మామిడి , చెమ్మ వంటి కూరగాయలను పండిస్తున్నానని, రైతు స్వయం సమృద్ధి సాధించడంతో పాటు, ఆరోగ్యం, స్వచ్ఛమైన, అత్యుత్తమ పోషక విలువలు కలిగిన పంటలను పండించేందుకు తాను ప్రకృతి వ్యవసాయం చేస్తున్నట్లు తెలిపారు. సహజంగా పండిన పంటలలో సారం ఎక్కువగా ఉంటుందని అన్నారు. కరోనా కారణంగా చావుకు దగ్గరగా వెళ్ళిన తాను హైదరాబాదు నుండి తన సొంత గ్రామానికి వచ్చి ఆవులతో, దేశవాళి విత్తనాలను వినియోగించి ప్రకృతి వ్యవసాయం చేసిన తర్వాత తన ఆరోగ్యం బాగు పడిందని, పత్తి, వరి పంటలను, ఇతర పంటలను సైతం ఎలాంటి రసాయన మందులు వాడకుండా పంటలను పండిస్తున్నానని, తన దగ్గర వినియోగదారులు వంద రూపాయల విలువచేసే వ్యవసాయ ఉత్పత్తులను కూడా 200 ఇచ్చి కొంటున్నారని, వ్యవసాయం ద్వారా జీవన విధానాన్ని మార్చుకునే విధంగా రైతులు, ప్రజలను తయారు చేయాల్సిన అవసరం ఉందని, గత ఐదు సంవత్సరాలలో తాను ఎరువులు పురుగు మందుల పై 10 రూపాయలు ఖర్చు చేయలేదని చండూరు మండలం, జక్కులవారి గూడెం కు చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు జక్కుల వెంకటేష్ అన్నారు. వ్యవసాయంపై ఉన్న మక్కువతో వచ్చిన ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదులుకొని గ్రామానికి వచ్చి ముందుగా సెమి ఆర్గానిక్ వ్యవసాయం చేస్తూ తర్వాత పూర్తిగా సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించానని, మార్కెటింగ్ చేసుకునే అవకాశం ఉన్న ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయం చేయాలని నిడమనూరు మండలం, గుంటుపల్లికి చెందిన రైతు నవీన్ రెడ్డి అన్నారు. తాను పండించిన పంటలను నల్గొండతో పాటు, హైదరాబాదులో అమ్మేందుకు స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నానని, నల్గొండలో ప్రస్తుతం రెండు స్టాల్స్ నిర్వహిస్తున్నానని, త్వరలోనే హైదరాబాద్లో మరో స్టాల్ ఏర్పాటు చేస్తున్నానని, సేంద్రియ పద్ధతిలో పండించిన పంటలను డబుల్ రేట్ ఇచ్చి కొనేందుకు వినియోగదాలు సిద్ధంగా ఉన్నారని, అందువల్ల రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. తానొక్కడినే సేంద్రీయ వ్యవసాయం చేయటమే కాకుండా, గ్రామాన్ని మొత్తాన్ని సేంద్రియ గ్రామంగా మార్చాలని కంకణం కట్టుకున్నట్లు తెలిపారు. మందులు, స్ప్రేయర్లు, ట్రాక్టర్లు అన్ని ఏర్పాటు చేసుకుని గోదాం కూడా కట్టించుకుని రైతుకు అన్ని సులభంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు నవీన్ రెడ్డి తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, అభ్యుదయ రైతులు కోట్టం సత్తిరెడ్డి ,శ్రీనివాసరావు, మందడి గోపాల్ రెడ్డి ,పల్లె జగన్, కనగల్ రాంరెడ్డి, బొడ్డుపల్లి ఈదయ్య, పెద్దఊర పాత ఎల్లయ్య, ఐలాపురం వెంకన్న తదితరులు నూతన పద్ధతిలో పండిస్తున్న ఉద్యాన, కూరగాయల సాగు, పామాయిల్ తోటల పెంపకం, ప్రకృతి వ్యవసాయం, లాభాలు, దిగుబడులు తదితర అంశాలపై వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి, సదస్సుకు హాజరయ్యారు. కూరగాయల సాగు, పామాయిల్ పై రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన కరపత్రాన్ని, బుక్ లెట్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు .



# ప్రైవేటుకు రెఫర్ చేస్తే కఠిన చర్యలు

## బాలింత మృతి సంఘటనపై మిర్యాలగూడ శిరీష హాస్పిటల్ పై మెజిస్టేరియల్ విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

గత డిసెంబర్లో కాన్పు కోసం ఆస్పత్రికి వచ్చిన దామరచర్ల మండలం, జైత్రం తండాకు చెందిన అడావత్ రాజేశ్వరికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యం సరిగా లేనప్పటికీ సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం లో నిర్లక్ష్యం వహించి రాజేశ్వరి మృతికి కారణమైన మిర్యాలగూడ శిరీష ఆస్పత్రి పై మెజిస్టీరియల్ విచారణతో పాటు, శాఖా పరమైన విచారణకు



ఆదేశిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్లో మృతురాలు రాజేశ్వరి కాన్పు కోసం మిర్యాలగూడలోని శిరీష ఆస్పత్రికి వెళ్లగా, అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ శిరీష చివరి క్షణం వరకు ఆసుపత్రిలో ఉంచుకొని అనంతరం నల్గొండ లోని ప్రభుత్వ ప్రధానాస్పత్రికి పంపించగా, డిసెంబర్ 28 న నల్గొండ ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో ప్రసవానంతరం రాజేశ్వరి మృతి చెందిన విషయం తెలిసిందే. రాజేశ్వరి మృతి చెందిన సంఘటనలో నిర్లక్ష్యం వహించిన మిర్యాలగూడ శిరీష ఆస్పత్రి పై మెజిస్టేబుల్ విచారణకు ఆదేశిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో మాతృ మరణాలపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఈ కేసు విచారణకు రాగా వైద్యాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇలాంటి సంఘటనలు జిల్లాలో పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేషెంట్ల అవగాహన లోపం, నిర్లక్ష్యం, తదితర కారణాలవల్ల మాతృ మరణాలు సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడి కార్యకర్తలు మొదలుకొని, ఆశ ,ఏఎన్ఎం, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది గ్రామాలలోని గర్భిణీ స్త్రీలు, గర్భిణీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రసవం సమయంలో చేయించుకునే పరీక్షలు, తదితర అన్ని అంశాల పట్ల వారికి అవగాహన కల్పించాలని అన్నారు. మహిళలు గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవమయ్యే వరకు నిరంతరం ఏఎన్ సి చెకప్ తో పాటు, ఈడిడీ ప్రకారం సుఖప్రసవం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఈ మధ్యలో ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తిన్నట్లయితే తక్షణమే చికిత్స అందించాలని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం స్థాయిలో సాధ్యం కానట్లయితే ఏరియా ఆసుపత్రులకు రిఫర్ చేయాలని అన్నారు. ప్రభుత్వ వైద్యులు రోగులను ప్రైవేట్ ఆస్పత్రులకు రిఫర్ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకుగాను ఆశ, అంగన్వాడి, ఏఎన్ఎంలు ఇల్లిళ్ళు తిరిగి వారికి అవగాహన కల్పించాలన్నారు. మాతృ మరణాలను నివారించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు ఐసిడిఎస్, రెవెన్యూ ,పంచాయతీరాజ్ తదితర అన్ని శాఖలు తోడుగా నిలవడంతో పాటు, అవసరమైన అన్ని రకాల సహకారాలు అందిస్తామని తెలిపారు. గ్రామాలలో ఎవరైనా ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్ముతున్నట్లు తమ దృష్టికి వస్తే అలాంటి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ , డి సి హెచ్ ఎస్ మాతృనాయక్, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ అరుణ కుమారి , జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిప్యూటీ డిఎంహెచ్వోలు, వైద్యాధికారులు, ఎంసిహెచ్ సూపర్వైజర్లు, సిడిపివోలు, ఆశ కార్యకర్తలు, హాజరయ్యారు.

# విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి..





## బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధి భౌరంపేటలోని డాలర్ మెడోస్ యందు శ్రీశ్రీశ్రీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన తృతీయ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి దయతో ప్రజలంతా సిరి సంపదలు భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బ్రహ్మోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మురళి యాదవ్, చింతా మల్లేష్, క్రిష్ణా రెడ్డి, బల్వంత్ రెడ్డి సునీల్ కుమార్ అనంత్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు సుదర్శన్ నరసింహ శర్మ, రామకృష్ణ లింగారెడ్డి గోవర్ధన్ రెడ్డి మధుసూదన్ రావు బాల్ రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మందుల సామేలు



**అడ్డగూడూ ర్, అక్షిత,ప్రతినిధి :-**

హైదరాబాదులోని బంజారాహిల్స్ మినిస్టర్స్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాఆటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామేలు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. శుక్రవారం మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని వారికి పుష్పగుచ్ఛం అందజేసి, కేక్ కట్ చేసి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

**చేర్యాల, అక్షిత ప్రతిని:**



రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు అయినా ఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ముత్యాల గ్రామ శివారులోని సలకాపూర్ స్టేజి వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బైక్ పై ఇద్దరు వ్యక్తులు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న గుర్తుతెలియని వాహనం వేగంగా వచ్చి బైకును ఢీ కొట్టి వెళ్లిపోవడంతో, బైక్ పై ఉన్న ఇరువురు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా, వారిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారు వీరన్నపేట గ్రామానికి చెందిన వారని గుర్తించారు. వారివి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సూర్యాపేట వైద్య రంగానికి ఏ రోగం వచ్చింది

**సూర్యాపేట అక్షిత ప్రతినిధి**



సూర్యాపేటజిల్లా కేంద్రంలో వైద్య రంగంలో ప్రక్షాళన జరగాలని, నకిలీ డాక్టర్ లపై చర్యలు తీసుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో సూర్యాపేట వైద్య రంగానికి ఏ రోగం వచ్చింది.చర్చా వేదిక జయశంకర్ మానవ వనరుల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు, ఐఎంఏ సభ్యులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు,ప్రజా సంఘాలు పాల్గొని మాట్లాడారు. ఇటీవల తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులు, ఆపిల్ స్కానింగ్ సెంటర్ ల పై తనిఖీలు నిర్వహించడంతో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయని అన్నారు.పేద అమాయక ప్రజలే లక్ష్యం గా నకిలీ డాక్టర్ లు, అర్హత లేని రేడియాలజిస్ట్ లతో స్కానింగ్ సెంటర్ లు నిర్వహించడం ఈ తతంగం అంతా ఆలస్యంగా వెలుగు లోకి రావడం నకిలీ డాక్టర్ లతో నిర్వహిస్తున్న ఆస్పత్రులను, ఆపిల్ స్కానింగ్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీజ్ చేయడం ప్రజల చైతన్యం ఫలితమే నని అభిప్రాయ పడ్డారు.ఇప్పటి వరకు అనుమతులు లేకుండా, రిజిస్ట్రేషన్ లేకుండా పలు ఆస్పత్రులను మెడికల్ మాఫియా డబ్బులు సంపాదనే ధ్యేయంగా నిర్వహిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడారని ఇక వారి ఆటలు సాగవని తెలిపారు.తెలంగాణ మెడికల్ కౌన్సిల్,ఐఎంఏ అనుమతి లేకుండా నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జర్నలిస్ట్ లు,ప్రజా సంఘాలు, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు,ఏఎంఏ పోరాటం, నకిలీ ల ఉదంతం బాగోతాలను బహిర్గతం చేయడం తోనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పై బదిలీ వేటు పడటం హర్షణీయమని చెప్పారు.పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తు నకిలీ డాక్టర్ లతో ప్రైవేట్ ఆస్పత్రులను నిర్వహిస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక నుంచి నకిలీ డాక్టర్ ల బెడద లేకుండా పేద ప్రజలకు అన్యాయం జరగకుండా ప్రజా చైతన్యం దిశగా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఇదే విధానాన్ని కొనసాగించాలని పలువురు విజ్ఞప్తి చేశారు. ధర్మార్జున్,తండు నాగరాజు, గట్ల రమాశంకర్, పాల్గొన్నారు.

# టీజేఎఫ్ మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ

**- జలవిహార్ జర్నలిస్టుల జాతర మహాసభ జయప్రదం చేద్దాం**

**- గురుపాదం గాలెంక నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు**

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

2001 సంవత్సరం మే 31న తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో కొద్దిమందితో ఏర్పాటైన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉవ్వెత్తున ఉద్యమాన్ని నడిపించడానికి అన్ని పార్టీలను ఐక్యం చేసి వివిధ వర్గాల ప్రజలను తెలంగాణ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించే విధంగా ఉద్యమాన్ని నడిపి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మే 31న హైదరాబాద్ జలవిహార్ లో జర్నలిస్టుల జాతర మహాసభ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి అల్లం నారాయణ నాయకత్వంలో నల్లగొండ జిల్లా టీయూడబ్ల్యూజే- 143 అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్ నేతృత్వంలో పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలెంక గురుపాదం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం నాంపల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో టీయూడబ్ల్యూజే -143 నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో టీజేఎఫ్ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే నాంపల్లి మండల శాఖ అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు కోట అయోధ్య, మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు కామ్ శెట్టి ప్రెస్ యాదయ్య, సీనియర్ జర్నలిస్టులు తిరుమణి శేఖర్, గాలెంక వినోద్ కుమార్, జి రవీందర్, జి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలి...!

## విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదు...!!

## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి...!!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, విత్తనాలకు అధిక ధరలకు విక్రయించరాదని, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. శుక్రవారం, జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలోని ఈరవెన్ను, గూడూరు గ్రామాల పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కొనుగోళ్ల రిజిస్టర్ లను, వడ్లు తూర్పారపట్టే విధానాన్ని తనిఖీ చేశారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన



ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపుగా ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ఈ రెండు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను త్వరితగతిన పూర్తిచేసి, మిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, లారీల కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అలాగే కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడారు. కేంద్రానికి ధాన్యాన్ని తీసుకొచ్చి ఎన్ని రోజులు అయింది? తేమ శాతం ఎంత ఉంది? కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా? వడ్ల తూకం సరిగా వేస్తున్నారా? అని ఆరా తీశారు. అనంతరం అదే మండల (పాలకుర్తి) కేంద్రంలో ఉన్న ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, అలాగే శ్రీ సుధ ఫెర్టిలైజర్స్ దుకాణాలను సందర్శించి, కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో విత్తనాల క్రయవిక్రయాల రికార్డులు, కంపెనీల పత్రాలు, విత్తన ప్యాకెట్లపై లేబుల్స్, వ్యాపార లైసెన్స్, కొనుగోళ్ల రిజిస్టర్ లను, స్టాక్ నిల్వలతో కూడిన ధరల పట్టిక బోర్డును పరిశీలించారు. రైతులు అధీకృత విత్తన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలను కొనుగోలు చేసిన తర్వాత విధిగా రైతు సంతకంతో కూడిన రసీదును ఇవ్వాలన్నారు. విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదని, అలా చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదే విధంగా దుకాణంలో విత్తనాలు కొనుగోలు చేసిన పలువురు రైతులకు తానే స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. ఎక్కడ కొన్నారు? ఎంతకు కొన్నారు? విత్తనాలకు అదనంగా నగదు ఏమైనా చెల్లించారా? ఈ విత్తన రకమే అని ఎలా తెలిసింది? గత సీజన్ లో ఏం వేశారు? రాబడి ఎంత వచ్చింది? బీటీ 3 రకం విత్తనాల అమ్మకాలు ఎక్కడైనా జరుగుతున్నాయా? అలాంటి వాటిని కొనుగోలు చేశారా? వంటి వివరాలను అడిగారు. ఈ మేరకు రైతులు స్పందిస్తూ.. ఆగ్రోస్, శ్రీ సుధ దుకాణాల్లో కొనుగోలు చేశామని, నాలుగు, ఐదు రకాల విత్తనాలు తీసుకున్నామని, మొత్తం రూ. 900, రూ. 1150కు కొనుగోలు చేశామని, పక్క రైతులు వాడారని, దిగుబడి బాగా వచ్చిందని, అందుకే ఆ రకమే కొనుగోలు చేశామని, గత సీజన్ లో కూడా రాబడి అధికంగా వచ్చిందని, అదనంగా నగదు అసలు చెల్లించలేదని, బీటీ 3 రకం విత్తనాలు ఎక్కడా కూడా లేవని రైతులు కలెక్టర్ కు వివరించారు. అందుకు గాను బీటీ 3 విత్తనాలు ఎక్కడా కూడా ఉపయోగించడానికి వీల్లేదని, అవి ఇంకా ప్రభుత్వ ఆమోదం పొందలేదని రైతులకు అవగాహన కల్పించారు. అలాగే వారి గ్రామాల్లోని రైతులకు కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని కోరారు. తదనంతరం స్థానిక మండలంలోని బమ్మెర గ్రామ పరిధిలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ క్రమంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల క్షేత్రస్థాయి ధ్రువీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, పక్కా సమాచారం సేకరించాలని, అర్హులను పారదర్శకంగా గుర్తించాలని, వారి వివరాలను ఆన్లైన్ లో తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ నాగేశ్వర చారి, ఎంపిడిఓ రాములు, ఆర్ఐ రాకేష్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అమృత్ మిత్ర వాటర్ బాడి 2. % ఉమెన్ ట్రీస్ కార్యక్రమం..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధిలో దుండిగల్ వార్డు కార్యాలయంలో ఉన్న మోతి పెద్ద చెరువు వద్ద అమృత్ మిత్ర వాటర్ బాడి 2. %నా% ఉమెన్ ట్రీస్ కార్యక్రమం దుండిగల్ పురపాలక కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా గ్రూపు మహిళ పొదుపు సభ్యులందరూ వాటర్ బాడీలను సందర్శించి వాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి, అదేవిధంగా ప్లాస్టిక్ బ్యాన్లో భాగంగా జుట్ బ్యాగులను వాడాలని అందరికీ వార్డులలో తెలిసే విధంగా చెప్పాలన్నారు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి మహిళ 10 మొక్కలు నాటాలని వివరించినారు, అదేవిధంగా మహిళా గ్రూపు సభ్యులతో ర్యాలీని చేసినారు ఈ కార్యక్రమంలో శానిటేషన్ విభాగం స్వాత్విక్ దుండిగల్ వార్డు జవాన్ క్రాంతి మున్సిపల్ మంజుల మహిళ రిసోర్స్ పర్సన్స్, మహిళా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు..

# పేదింటి బిడ్డ వివాహానికి ఉల్లెంగల సేవా ట్రస్ట్ ఆర్థిక సాయం

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం కడవేర్గు గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన గదరాజు భాగ్యమ్మ – కీ.శే.ఎల్లయ్య దంపతులకు ముగ్గురు ఆడపిల్లల సంతానం ఉండగా, వీరిలో పెద్ద కూతురు సంధ్య వివాహం ఈరోజు జరుగుతున్నందున, ఈ నిరుపేద కుటుంబానికి శుక్రవారం ఉల్లెంగల సేవా ట్రస్ట్ చైర్మన్ ఉల్లెంగల ఏకానందం సహకారంతో 5000 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గదరాజు ఎల్లయ్య కుటుంబ సభ్యులు ఏకానందం కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు బంగారిగల్ల కిరణ్, సోషల్ మీడియా వారియర్ గోనెపల్లి మహేష్ తదితరులు ఉన్నారు.



# నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్

ఖమ్మం /అక్షిత బ్యూరో :

నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు సందర్శించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయన స్టేషన్ నిర్వహణ పోలీసుల పనితీరు సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు విచారణలో వున్న కేసులు చార్జిషీట్ 5ఎస్ అమలు సీసిటివి జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. స్టేషన్ హౌస్ మేనేజ్మెంట్ పోలీస్ స్టేషన్ సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు పోలీస్ స్టేషన్ అవరణలో వున్న కేసులకు సంబంధించిన వాహనాలు పరిశీలించారు. పెట్రో కార్ బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల




నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

## సీఎం సహాయ నిధి ప్రజలకు గొప్ప వరం

## - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి

నాంపల్లి, అక్షిత న్యూస్:

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ 31 మంది లబ్ధిదారులకి 8 లక్షల 48 వేల రూపాయలు చెక్కులు శుక్రవారం నాంపల్లి మండల



కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య ఆధ్వర్యంలో మండలంలో ఉన్నటువంటి వివిధ గ్రామాల నుంచి వచ్చిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గజ్జల శివారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతల కొండల్,నాంపల్లి పట్టణ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, బట్టు జగన్ యాదవ్, మాజీ సర్పంచ్ చందు యాదవ్, మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, చిలుకూరు బిక్షం, కోరే కిషన్, జంపాల సైదులు, సంగం గణేష్ పంగ కొండయ్య, గాదపాక నాగరాజు, చత్రపతి కోరే శివ, జల ముత్తయ్య, బిరుడోజు స్వామి, మహిళా నాయకురాలు బిరుధోజు ఉషారాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల్లో సృజనాత్మకత

రాజేంద్రనగర్, మే23 అక్షిత ప్రతినిధి :

రాజేంద్రనగర్ సర్కిల్ శేరిలింగంపల్లి ప్రాజెక్ట్ మైలర్ దేవ్ పల్లి సెక్టర్ బాబుల్ రెడ్డి నగర్ లో మహిళా బిల్డింగ్ ప్రథమ్ ఫౌండేషన్ హిమ బిందు, అంగన్వాడి కేంద్రం 2 అనిత ఆధ్వర్యంలో పాఠశాల సంసిద్ధత మేళా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ హాజరై మాట్లాడుతూ చిన్నారులకు విద్యారంగంలో మౌలిక నైపుణ్యాలు, అనుకూల వాతావరణం కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాల మాధ్యమంగా చిన్నారుల్లో సృజనాత్మకతను పెంపొందించడం వల్ల భవిష్యత్తులో వారు నైపుణ్యం గల విద్యార్థులుగా ఎదగగలరని అన్నారు. నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ...చిన్నారులకు విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే ఈ విధమైన మేళాలు వారిలో ఆసక్తిని రేకెత్తిస్తాయి. చిన్న వయస్సులోనే విద్యాబోదన ప్రారంభమైతే, పిల్లలు భవిష్యత్తులో మెరుగైన స్థాయికి చేరగలరని అన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ కవిత మాట్లాడుతూ... ఈ మేళా ద్వారా చిన్నారుల్లో శారీరక, మానసిక, సామాజిక మరియు భావనాత్మక అభివృద్ధికి అవసరమైన నైపుణ్యాలను ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశ్యం. పిల్లలు ఆటల ద్వారా నేర్చుకుంటారు అనే సూత్రంతో, ఈ కార్యక్రమంలో అనేక రకాల గేమ్స్, కథల కార్యక్రమాలు, బొమ్మల ప్రదర్శనలు, అభినయ నాటికలు కళా కార్యక్రమాలు నిర్వహిస్తారు అని అన్నారు. క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, సూపర్వైజర్, పద్మజ ఎస్. అశోక్, సునీల్, ప్రవీణ్ సన్నీ కార్తీక్ అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, మాధవి, రత్న, గౌరీ ప్రేమ దేవి, ఆశవర్కర్లు మంగ, మణెమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.



# అనుమానాస్పద స్థితిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ మృతి

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :



అనుమానస్పద స్థితిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ మృతి చెందిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా గురజాల గ్రామానికి చెందిన నాగిరెడ్డి (32), రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధి మంగల్ పల్లిలోని భారత్ ఇంజనీరింగ్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నాడు. అయితే నాగిరెడ్డి అదే భారత్ కాలేజీలో పనిచేసే శివకృష్ణారెడ్డి అనే వ్యక్తితో కలిసి సుప్రియ హాస్టల్ లో ఒకే రూమ్ లో ఉండేవారు. కాగా సుప్రియ హాస్టల్ లో శుక్రవారం నాగిరెడ్డి అనుమానాస్పద స్థితిలో రూమ్ లో చనిపోయి ఉన్నాడు. దీంతో సమాచారం అందుకున్న మృతుడి బావమరిది వెంకటకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు ఏమనగా నాగిరెడ్డి మూడు నెలలుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నాడని, గత కొంతకాలంగా మద్యానికి బానిసైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తదుపరి వివరాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం పూర్తిగా వెల్లడిస్తామని సీఐ తెలిపారు. బాడీ ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# కర్ణాటకలో సైబర్ నేరస్థుడిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

ఖమ్మం /అక్షిత బ్యూరో :

మనీ లాండరింగ్ కేసులో అరెస్టు చేస్తామని ఖమ్మంకి చెందిన రిటైర్డ్ ఉద్యోగిని బెదిరించి డిజిటల్ అరెస్టు చేసి సుమారు 1.12 కోట్ల రూపాయలు దోచుకున్న కేసులో వ్యక్తిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు కర్ణాటకలోని హుబ్లీలో అరెస్టు చేసినట్లు సిపి సునీల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం అర్బన్ మండలంలోని టీచర్స్ కాలనికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి అయిన నాగుల బ్రహ్మం కి ఫోన్ లో మనీ లాండరింగ్ పాల్పడారని ముంబాయి పోలీసులమని అరెస్టు చేస్తామని బెదిరించి అక్టోబర్-2024 లో ఫలు ధఫాలుగా సుమారు 1.12 కోట్ల రూపాయలు దోచుకున్న కేసులో రూ. 32 లక్షలు అకౌంటికి వెళ్ళిన మహ్మద్ జాఫర్ బెల్గాం, వయస్సు 40 సం? రాల వ్యక్తిని కర్ణాటకలోని హుబ్లీలో అరెస్టు చేసినట్లు నిందుతున్ని సైబర్ క్రైమ్ కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కి తరలించారు అని తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించి, కర్ణాటకలోని హుబ్లీలో నిందుతున్ని అరెస్టు చేసి, ఖమ్మంకి ట్రాన్సిట్ వారెంట్ ద్వారా తీసుకువచ్చిన సైబర్ క్రైమ్ డిఎస్పీ ఆర్ వి ఫణిందర్ ఎస్సై రంజిత్ కుమార్ ని సహకరించిన ఎస్సై విజయకుమార్ మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సిపి అభినందించారు.



# రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సిందం శశికాంత్.



**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా స్వయం అభివృద్ధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని, ఈ పథకం యువతకు సువర్ణ అవకాశంగా ఉపయోగపడుతుందని యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు సిందం శశికాంత్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. బ్యాంకు సిబిల్ స్కోర్ ఉన్నవారికి రుణాలు ఇవ్వడం జరుగుతుందని నిరుద్యోగ యువత కొంత గందరగోళానికి గురికావడం జరిగిందని, ప్రస్తుతం లబ్ధిదారులకు సిబిల్ స్కోర్ కి సంబంధం లేకుండానే రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మండలంలోని ఎంపీడీవో అలాగే బ్యాంక్ అధికారులతో మాట్లాడడం జరిగిందని యువతకు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిబంధనల ప్రకారం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రుణాలు మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా నిలవాలని రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రజా పాలనలో పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని ఎస్సీ ఎస్టీ బీసీ నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి స్వామి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తుడుం ప్రశాంత్, కార్యదర్శి తుడుం ఇంద్రకరణ్, నాయకులు దుర్గ ప్రసాద్, చందు, యాదగిరి, మల్లేష్, నరేష్, స్వామి, మర్రికింది స్వామి, కొత్తపల్లి నవీన్, చింటు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ చందానగర్ సర్కిల్ కార్యాలయ ముట్టడించిన యం సి పి ఐ యు పార్టీ...

## ఓంకార్ నగర్ వాసులను వరద ముంపు నుండి రక్షించాలి...

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

చందానగర్ సర్కిల్ కార్యాలయం ముందు ఓంకార్ నగర్ వాసుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా యం సి పీ ఐ (యు ) మియాపూర్ డివిజన్ కార్యవర్గ సభ్యులు జి లలితా అధ్యక్షతన జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి యం సి పీ ఐ( యు) గ్రేటర్ హైదరాబాద్ సహయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ లో వెనుకబడిన వర్గాలు నిరుపేదలు గత 25 సంవత్సరాల నుండి ఇండ్లు నిర్మించుకొని ఆ సౌకర్యాలతో ఎలాంటి మౌలిక సదుపాయ లేకుండా గుంటలు తొవ్వుకొని నీరు త్రాగి అనారోగ్య బారిన పడుతున్నారు అయినా కనీసం మౌలిక సదుపాయాలు కల్పించలేని ప్రభుత్వాలు హైటెక్ సిటీకి ఆమడ దూరంలో ఉన్న ఈ పేద ప్రజలకు పట్టించు కొనే నాధుడు లేకుండా పోయారు. స్థానిక కార్పొరేటర్ పేద ప్రజల ఓట్లు అవసరమే తప్ప వాళ్ళ అభివృద్ధికి ఎలాంటి చర్య తీసుకోకుండా బడుగు బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారు. నాయనమ్మ కుంట చెరువు అభివృద్ధి పేరుతో వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని చెబుతూ చెరువు కట్టను తమ ఇష్టానుసారంగా మలుపుతూ పక్కనే ఉన్న ఆక్రమణదారులకు వంత పాడుతూ వారికి అనుకూలంగా చెరువు కట్టను మలుపులు తిప్పడంతో పేద ప్రకజలకు శాపంగా మారింది భారీ గా మట్టి ఎత్తుగా పోయడం వలన పక్కనే ఉన్న ఓంకార్ నగర్ వర్షం వచ్చినా మునిగిపోయి ఇండ్లలో వస్తున్నాయి. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా ఓంకార్ నగర్ డ్రైనేజ్ సమస్యను పరిష్కరించకుండా చెరువు కట్ట ఎత్తు పెంచడం వలన ఇవన్నీ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్య పలుసార్లు కార్పొరేటర్ మరియు అధికారుల దగ్గరికి తీసుకెళ్లిన పట్టించుకోలేదు కాబట్టి ఈ రోజు




యంసిపీఐ (యూ) మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ ఎదురుగా మరియు చందానగర్ సర్కిల్ 21 కార్యాలయం ఎదురుగా బస్తీ వాసులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది సమస్య పరిష్కరించకపోతే భవిష్యత్తులో ప్రజా ఆందోళన ద్వారానే అధికారులు మరియు రాజకీయ నాయకుల మెడలు వంచి పనులు చేపిస్తామని అన్నారు. చందానగర్ సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ ని కలిసి సమస్య వివరించగా వారు సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో యం సి పి ఐ యు మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, మియాపూర్ డివిజన్ సహాయ కార్యదర్శి పల్లె మురళి, పార్టీ గ్రేటర్ నాయకులు అంగడి పుష్ప, విమల, డివిజన్ నాయకులు శివాని, జంగయ్య, ఇషాక్, బస్తీ వాసులు పాల్గొన్నారు



# బల్దియా అధికారుల కమిషన్ లీలలు ప్రజా ధనం ప్రైవేటు కు దారాదత్తం

## ఉన్నతాధికారులు స్పందించి వీటి పై సమీక్షించాలి కార్పొరేటర్ సురేష్ జోషి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం, బల్దియా నిధుల దుర్వినియోగం చేస్తున్నారని13వ డివిజన్లో చెత్త ట్రాక్టర్ పనిచేయకపోవడంతో 13 రోజులు ట్రాక్టర్ పక్కకు పెట్టి, ప్రైవేట్ ట్రాక్టర్ తో పనులు చూపించిన ఇంజనీరింగ్ అధికారులు. కేవలం 3000 రూపాయలతో మున్సిపాలిటీ ట్రాక్టర్ రిపేరు చేయాల్సింది పోయి, రోజుకి 2200 ఇచ్చి ప్రైవేట్ ట్రాక్టర్ తో పనులు చేయించారు. ప్రైవేటు ట్రాక్టర్ కూడా మొరాయించడంతో స్థానిక కార్పొరేటర్ జిడబ్ల్యూంసి కార్యాలయం ముందు మున్సిపాలిటీ ట్రాక్టర్ రిపేరు చేయించారు. అధికారులు సకాలంలో స్పందించి ఉంటే,13 రోజులకు ప్రైవేట్ ట్రాక్టర్ కి వెచ్చించిన 28600 రూపాయల ప్రజా ధనం ఆదా అయ్యేవని,సానిటేషన్ సమస్యపై అసహనం వ్యక్తం చేసిన 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషి. ఇలాంటి నిర్లక్ష్యాలు ఇంకా జరుగుతున్నాయా ఈ నిర్లక్ష్యానికి శానిటేషన్ ట్రాక్టర్ల సూపర్వైజర్ లు ఇంజనీర్ అధికారులే కారణమా, లేక బల్దియా ఆరోగ్య అధికారా దీని పైన ఇలాంటి విషయాల పైన సరిదిద్దుకునే చర్యల్లో భాగంగా ఉన్నతాధికారులు సమీక్షించి ప్రజా ధనం రక్షించుకోవాలని కార్పొరేటర్ సురేష్ జోషి పేర్కొన్నారు.

## గ్రామ మాజీ సర్పంచ్ మంగా శ్రీనివాస్ ఆర్థిక సహాయం

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి : మంచాల మండలం బండలేమూర్ గ్రామానికి చెందిన వర్త్య జ్యోతి బాలరాజ్ దంపతుల కుమార్తె వర్త్య కళ్యాణి వివాహానికి గ్రామ మాజీ సర్పంచ్ మంగా శ్రీనివాస్ 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి బలరాం మాట్లాడుతూ ప్రతి ఆడపడుచుకు ఒక అక్కగా, ఇంటికి పెద్ద కూతురుగా భావించి మాలాంటి పేదరికంలో ఉన్న ఆడపడుచులకు అండగా ఉండి,ఆడపడుచుల వివాహానికి తమ వంతు ఆర్థిక సహాయం చేస్తున్నందుకు మంగా శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నాము అని అన్నారు. అలాగే ధనం ఉంటే దాచుకునె ఈ రోజుల్లో తమ దగ్గర ఉన్న లేకున్నా ప్రతి ఆడపడుచులకు సహాయం చేస్తున్నందుకు ఆ దంపతులకు దైవ స్వరూపులుగా వారిని భావిస్తున్నాము.అలాగే ఆ భగవంతుడు వారికి సహాయం చేసే ధైర్యం వారికి ఆ భగవంతుడు ఇవ్వాలని అలాగే వారికి తోడుగా భగవంతుడు ఉండాలని ఆకాంక్షిస్తున్నాము. ఈ కార్యక్రమంలో %వఇ% గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కిషన్ నాయక్, మాజీ వార్డు నెంబర్ జనార్ధన్, కాంగ్రెస్ యువ నాయకుడు పాతులోత్ బాలాజీ, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి జోనల్ పరిధిలోనీ అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## - జోనల్ కమిషనర్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన కార్పొరేటర్ల సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే, కార్పొరేటర్లు మంజుల రెడ్డి, వి సింధు ఆదర్శ రెడ్డి, మేట్టు కుమార్ యాదవ్, వి గంగాధర్ రెడ్డి, బి రాజ్ కుమార్, దేదీప్య, జగదీశ్వర్ గౌడ్, పుష్ప నగేష్ యాదవ్, అలాగే అన్ని సర్కిళ్ళ ఉప కమిషనర్లు మరియు సూపర్ టెండింగ్ ఇంజనీర్, గేమ్స్ ఇన్స్పెక్టర్ మొదలైన అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే మాట్లాడుతూ అన్ని విభాగల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. సమిష్టి కృషి తో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి కి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో




నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై చర్చించడం జరిగిందనీ తెలిపారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇచారు, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని కోరారు. నాలాల విస్తరణ పనులను వేగవంతం చేయాలని , పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, వర్షాకాలం లోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, నాలల విస్తరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మోత్కూర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ



**అడ్డగూడూర్, అక్షిత ప్రతినిధి**

ఆత్మకూర్ మండల పరిధిలోని ఖప్రాయపల్లి ఎస్ ఆర్ గార్డెన్లో జరిగిన అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన జోగు సైదమ్మ - మల్లయ్య దంపతుల కుమారుడు జోగు మధు - రేవతిల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మోత్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ వారితోపాటు ఈ కార్యక్రమంలో పొడిచేడు ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు కాసర్ల లక్ష్మయ్య, పాశం మత్స్యగిరి,బండ నరసింహులు, బండ లింగయ్య, నోముల లక్ష్మయ్య, నోముల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అలంకరణలో పిల్లలమర్రి శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు శుక్రవారం సందర్భంగా స్వామి వారిని అర్చకులు ముడుంభై రఘువరన్ ఆచార్యులు విశేషంగాఅలంకరించారు.శుక్రవారం కావటంతో అధిక సంఖ్యలోభక్తులుస్వామినిదర్శించుకున్నారు.అర్చకుడు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం స్వామి వారికి పుష్పాలంకరణ సేవ ఉంటుందని భక్తులు ఈ సేవలో పాల్గొని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారికి కృపకు పాత్రులు కాగలరు అని తెలిపారు.అనంతరం దేవాలయ నిర్మాణ ధర్మకర్త మండలి ఆధ్వర్యంలో కీ. శే ఉమ్మెంతల చక్రపాణి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఆయన విగ్రహానికి నివాళులర్పించి తదుపరి చకిలం సుదర్శన్ రావు సేకరించి రచించిన చెన్నకేశవ స్వామి ఆలయ చరిత్ర త్రిమూర్తి నివాస క్షేత్రం పిల్లలమర్రిపుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉమ్మెత్తల ఆహ్లోద రావు, హరి ప్రసాద్, జగన్నాథ రావు, వరప్రసాదరావు ,చక్రధర్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ గూకంటి రాజాబాబు రెడ్డి కమిటీ సభ్యులు కందకట్ల రాంబాబు,మల్లికార్జున్ ,శంకర్,గ్రామస్తులు రాపర్తి మహేష్ ,సోమగాని లింగస్వామి ,చెరుకుపల్లి శ్రీనివాస్ ,గడ్డం వెంకటేశ్వర్లు, సైదులు ,తూటిపల్లి సత్తయ్య ,అంక బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# విడి విత్తనాలతో అధిక ప్రమాదం

## రైతులకు నాణ్యమైన వితానాలు అందించడం విత్తన సంస్థల, డీలర్ల బాధ్యత.

## కె. నరసింహ ఎస్పీ

**సూర్యాపేట, అక్షితప్రతినిధి:**

నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోవద్దు, వ్యవసాయ పనులు ప్రారంభించడానికి రైతులు సిద్ధమౌతున్నారు, అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి, నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలి, నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దు అని జిల్లా ఎస్పీ శ నరసింహ. కోరారు, సంభందిత అధికారులుఅందరూసమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ వితనాలు సరఫరా జరగకుండా చూడాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాల నిర్మూలనకు అధికారులకు స్రస్తమైన ఆదేశాలు జారీ చేయడం జరిగినది. ఆరుగాలం కష్టపడే రైతు నష్టపోకుండాచూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై పై ఉన్నది, విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి అన్నారు.రైతులకు,వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తాము, పీడీ యాక్ట్ తప్పదు, షీట్స్ నమోదు చేస్తాం అని హెచ్చరించారు. సూర్యాపేట జిల్లా ఆంధ్రా ప్రాంతానికి ముఖ్య సరిహద్దుగా ఉన్నది ఇక్కడ నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉన్నది, ముందస్తు తనిఖీలు, రైతులకు అవగాహన కల్పించడం, డీలర్స్ కు అవగాహన కల్పించడం, సరిహద్దు లలో పటిష్టమైన నిఘా తో నకిలీ విత్తనాలు నివారించాలి అని ఎస్పీ గారు అన్నారు. రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలి, గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారి పై నిఘా ఉంచాలి అని ఆదేశించారు. రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి అని ఎస్పీ గారు విజ్ఞప్తి చేసినారు నాణ్యమైన కంపెనీవిత్తనాలుఎంచుకోవాలి, లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దు అని కోరినారు, తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాల్లోకి వచ్చే మధ్యవర్తుల వద్ద విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు, ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్స్ నుండి విత్తనాలు కొనుగోలు చేస్తే మంచిది అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల లనుండి ఎక్కువ మొత్తంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారులసలహాల ుతీసుకోవాల నికోరినారు.నకిలీవిత్తనాలగురించి,అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి పోలీసు వారికి, వ్యవసాయ శాఖఅధికారులకు సమాచారం ఇవ్వాలి అని కోరినారు.



# నరమేధం వెంటనే ఆపాలి

## ఎన్ కౌంటర్ పై సుప్రీం జడ్జితో విచారణ జరిపించాలి

## మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ, మే 23 అక్షిత ప్రతినిధి :**

ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో జరుగుతున్న ఆపరేషన్ కగార్ నరమేధంను ప్రభుత్వం వెంటనే ఆపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో ప్రభుత్వం నరమేధం సాగిస్తుందని ఆయన వ్యక్తం చేశారు. ఎంతోమంది మావోయిస్టులు చనిపోయారని చెప్పారు. ఆపరేషన్ కగార్ పేరిట సృష్టించే నరమేధాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కగార్ ఆపరేషన్ ను వెంటనే ఆపి అక్కడ ఉన్న మిలిటరీ, పోలీసు బలగాలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసుల ప్రజల కోసం పోరాటాలు చేస్తున్న వారిని ప్రభుత్వం దుర్మార్గంగా చంపడం హేయమైన చర్య అన్నారు. చర్చలకు వస్తామని సానుకూలంగా స్పందించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అదేమీ పట్టించుకోకుండా కక్షపూరితంగా ఎన్కౌంటర్ చేయడం సరైనది కాదన్నారు. ఉగ్రవాదులతో ఒక వైపు చర్చిస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. అడవిలో ఉన్నవారు ఆదివాసీ ప్రజల కోసం పోరాడుతున్నారే తప్ప వ్యక్తిగత హింస చేయడం లేదని చెప్పారు. వారిని దేశద్రోహులుగా ఉగ్రవాదులుగా చిత్రీకరించి కాల్చి చంపడం సరైనది కాదన్నారు. అడవిలో ఉన్న సహజ వనరులు ఖనిజ సంపద నిక్షేపాలు కాజేసి బడా కంపెనీలకు అప్పజెప్పడం కోసం ప్రభుత్వం ఈ చర్యలకు దిగిందని విమర్శించారు. కాశ్మీర్ లో 27 మంది పర్యాటకులను ఉగ్రవాదుల హత్య చేస్తే హత్య చేసిన ఉగ్రవాదులను కేంద్రం ఇప్పటివరకు పట్టుకోలేదని, ఆక్రమిత కాశ్మీర్ ను స్వాధీనపరచుకోలేదని, ఏం సాధించారని యుద్ధం ఆపేశారని ప్రశ్నించారు. దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్ పై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఎన్కౌంటర్ విషయాలను ప్రజలకు, అఖిలపక్షానికి వివరించాలని, పార్లమెంట్లో చర్చించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం ఒన్, టూ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రవినాయక్, వినోద్ నాయక్, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, నాయకులు కృష్ణయ్య పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా చింతకాని మండలం వందనం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ బడేసాహెబ్ కుమారుడి వివాహం కోదుమూరు లో జ్యోతి కళ్యాణ మండపం నందు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు షేక్ ఆరిఫ్ ఉస్సేన్ - షేక్ అమీషా బేగం లను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గడ్డంగుల సమస్య చైర్మన్ రాయల నాగేశ్వరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ జిల్లా నాయకులు సాదు రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

**నూతన వధూ-వరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పువ్వాడ**

ఖమ్మం జిల్లా చింతకాని మండలం కోదుమూరు గ్రామం నందు దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షుడు బడే సాహెబ్ కుమారుడు ఆరిఫ్ హుస్సేన్ -అమిషా బేగం వివాహనికి హాజరై వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్.

# మంత్రిని కలిసిన రాయపోల్ మండల కాంగ్రెస్ నాయకులు

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ వారి నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల రామ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా హైదరాబాద్ మంత్రి క్యాంపు కార్యాలయంలో శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు. మంత్రి ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, కాంగ్రెస్ నాయకులు పంజాల రవి గౌడ్, పంజాల నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కోనుగోలు వేగవంతం చేయాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్డిఓ కృష్ణారెడ్డి**

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి:-**

రానున్న రెండు మూడు రోజుల్లో వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్డీవో కృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని మానాయిగుంట గ్రామంలో పిఎస్సిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో వర్షాలు ఎక్కువ పడే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వడ్లను త్వరగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. లారీలో లోడ్ అయిన వెంటనే మిల్లర్లు త్వరితగతిన దిగుమతి చేసుకునే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు పడుతుండడంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని చేశారు.

# గంగమ్మ తల్లి జాతరకు సర్వం సిద్ధం



## వీర్లపాలెంలో 25,26న జాతర

**మిర్యాలగూడ/దామరచర్ల మే 23 అక్షిత ప్రతినిధి :**

దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవంగా వెలుగొందుతున్న గంగమ్మ తల్లి దేవాలయం ఈనెల 25, 26న జరిగే జాతరకు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యింది . ప్రతి రెండు సంవత్సరాలకు ఓసారి ఆనవాయితీగా జరిగే జాతర ఉత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్మన్ అల్లం గంగరాజు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాలను పూర్తి చేశారు. గ్రామ పొలిమేరలో ప్రవేశం వద్ద వెలిసియున్న గంగమ్మ తల్లి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా భక్తుల పూజలు అందుకుంటుంది. అమ్మవారికి ప్రతి రెండేళ్లకోసారి ఆనవాయితీగా జాతరను నిర్వహిస్తూ ఉంటారు. బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకుంటారు. సాంప్రదాయ నృత్యాలతో జాతర నాడు అమ్మవారి ఊరేగింపు కన్నుల పండుగగా చేపడుతారు. జాతర సందర్భంగా గ్రామంలో పలు సంఘాలు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జాతరకు వీర్లపాలెం నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిగా భక్తులు తరలిరానున్నారని భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ అల్లం గంగరాజు తెలిపారు.

